మహబూబ్‌నగర్
వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల/నారాయణపేట



# భారీగా రేషన్ బియ్యం పట్టివేత

**510 బస్తాలు స్వాధీనం, నిందితుడిపై కేసు నమోదు : నారాయణపేట సిఐ శివశంకర్**



రేషన్ బియ్యం పట్టుకున్న సీఐ శివశంకర్, ఎస్సై రాజు

**దామరగిద్ద,ఏప్రిల్ 18 ప్రభాతవార్త:** దామరగిద్ద పోలీస్ స్టేషన్ పరిధిలోని విఠలాపూర్ గ్రామ శివారులో పాడుబడిన ఇంట్లో భారీగా రేషన్ బియ్యం నిల్వ ఉంచినట్లు వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు దాడులు నిర్వహించారు. నారాయణపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ శివశంకర్ ఆధ్వర్యం లో ఎస్సై రాజు, డిటి ఆనంద్, సిబ్బంది కలిసి శనివారం రాత్రి సంయుక్తంగా దాడులు చేపట్టారు. ఈ దాడుల్లో మొత్తం 510 బస్తాలు (238 క్వింటాళ్లు) రేషన్ బియ్యం, ఒక డీసీఎం వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు.విచారణలో ఈ పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ (పిడిఎస్) బియ్యం వికారాబాద్ జిల్లాదౌల్తాబాద్ మండలానికి చెందిన వెంకటేష్‌కు సంబంధించినదిగా పోలీసులు గుర్తించారు. అతను గత కొన్ని రోజులుగా దౌల్తాబాద్ మండలం పరిధిలోని గ్రామాల నుంచి తక్కువ ధరకు రేషన్ బియ్యాన్ని సేకరించి, ఇక్కడ దాచి కర్ణాటక రాష్ట్రంలో అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు తెలిసింది. పట్టుబడిన బియ్యం,వాహనాన్ని పోలీస్‌స్టేషన్‌కు తరలించి,పంచనామా పూర్తిచేసిన అనంతరం నిందితుడు వెంకటేష్‌పై కేసు నమోదుచేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై రాజు తెలిపారు.



ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఉన్న తాగునీటి ట్యాంకును తొలగించిన దృశ్యం

## ప్రభుత్వ పాఠశాలను కబ్జాదారుల నుండి కాపాడాలి

**ఎస్సైకి వినతి పత్రం అంద చేసిన గిరిజనులు**

**ఖిల్లాఘనపురం ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** కబ్జాదారుల నుండి ప్రభుత్వ పాఠశాలను కాపాడాలని ఎస్సైకి ఫిర్యాదు చేసిన గిరిజనులు. మండల పరిధిలోని కొత్తపల్లి తండాకు చెందిన పాఠశాలను శనివారం అధికార పార్టీకి చెందిన కొందరు కబ్జా చేయడా నికి ప్రయత్నించారు. విషయం తెలు సుకున్న కొత్తపల్లి తండా గిరిజనులు ఆదివారం స్థానిక ఎస్సై వెంకటేష్‌కు ఫిర్యాదు చేశారు. 30సంవత్సరాల క్రితం కొత్తపల్లి తాండ లో ప్రభుత్వ భూమిలో పాఠశాలను ఏర్పాటు చేశార ని గత నాలుగు సంవత్సరాల క్రితం పాఠశాలకు పక్కనే ఉన్న భూమి 33 ఎకరాలను అధికార పార్టీకి చెందిన ఇరువురు కొనుగోలు చేశారని ఆ స్థలంలో వేరుసెనగల గోదాములను ఏర్పాటు చేశారు. గత కొంతకాలంగా ఆ స్థలాన్ని చదును చేస్తూ పాఠశాలకు సమీపంలో విద్యార్థుల కోసం ఏర్పాటుచేసిన నీళ్ల ట్యాంకును శనివారం రాత్రి జెసిబి సహాయంతో తొలగించారు.ఆదివారం ఉదయం పాఠశాల ఆవరణ అంతా చదును చేసి ఉండడంతో గిరిజనులు పోలీస్ స్టేషన్లో అధికార పార్టీకి చెందినసాయి చరణ్ రెడ్డితో పాటు మానాజీపేట గ్రామానికి చెందిన రామకృష్ణారెడ్డిపై ఫిర్యాదు చేశారు. పాఠశాల స్థలాన్ని కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్న ఇరువురిపై కేసు నమోదు చేసి ప్రభుత్వ పాఠశాలను కబ్జాదారుల నుండి కాపాడాలని వినతి పత్రం అందజేశారు.



బస్తీ దవఖాన నిర్మాణానికి భూమి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే

## ప్రజా ఆరోగ్యమే లక్ష్యం : ఎమ్మెల్యే

**గద్వాల ఏప్రిల్ 19, ప్రభాతవార్త :** ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. ఆదివారం 9వ వార్డ్ లో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (బస్తీ దౌఖాన) కు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్య దృష్టిలో ఉంచుకొని ప్రజలకు మెరుగైన వైద్యం అందుబాటులో ఉండాలని వార్డులలో బస్తీ దౌఖానా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలపారు. వార్డులో ప్రజలకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు వచ్చిన వెంటనే వార్డులో అతి సమీపంలో ఆసుపత్రి ఏర్పాటుచేయడంతో ప్రజలకు అవసరమైన చికిత్సను అందించవచ్చునని ఎమ్మెల్యే అన్నారు.బస్తీ దావఖానాలో డాక్టర్, సిబ్బందిని,మందులను ఏర్పాటుచేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని విధాలుగా ప్రజల ఆరోగ్య సౌకర్యలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ బస్తీ దావఖానలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తుమ్మల జయలక్ష్మి నరసింహులు యాదవ్, వైస్ చైర్మన్ శంకర్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్ బాబర్,కౌన్సిలర్స్ రామలింగేశ్వర కాంమ్లే, వెంకటమ్మ, లత వంట భాస్కర్ వేదవతి వెంకటేశ్వర్‌రెడ్డి,నాగులయాదవ్,గోవిందు, చంద్రశేఖర్, సత్యం,మాజీ కౌన్సిలర్స్ మురళి,నరహరి శ్రీనివాసులు,శ్రీను ముదిరాజ్, ఇసాక్,మున్సిపల్ కమిషనర్,నాయకులు సాయిశ్యామ్ రెడ్డి, షకుర్, బంగిసుదర్శన్, రిజ్వాన్, ప్రవీణ్, లక్ష్మన్న, ముత్యాలరవి, ఇలియాస్, బీచుపల్లి,రామాంజనేయులు నాగేంద్రయాదవ్,గంటరమేష్,మోబిన్,ఓం ప్రకాష్ కాంమ్లే శ్రీనివాస్ యాదవ్,రామకృష్ణ, పరశురాముడు పాల్గొన్నారు.



భూమిపూజ చేస్తున్న మంత్రి వాకిటి శ్రీహరి

## యుద్ధ ప్రాతిపదికన మక్తల్-నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకం

**దామరగిద్ద, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :** మక్తల్-నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతలపథకాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని రాష్ట్ర క్రీడా, పాడి పారిశ్రామికాభివృద్ధి, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు.దామరగిద్ద మండలం కానుకుర్తి వద్ద నిర్మిస్తున్న రిజర్వాయర్‌కు ఆయన భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేస్తామని హామీ ఇచ్చి నిరక్ష్యం చేసిందని విమర్శించారు.ఆ కారణంగా పాలమూరు ప్రాంత రైతులు తీవ్రంగా -మిగతా3లో..

# పేరూరు స్ఫూర్తి.. రాష్ట్రానికి మార్గదర్శి...

- 75 ఏళ్ల ప్రభుత్వ పాఠశాల
- వజ్రోత్సవ వేడుకల్లో మంత్రి
- వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యే
- మధుసూదన్ రెడ్డి, సందేశం
- గ్రామానికి మినీ స్టేడియం హామీ...
- పాఠశాల అభివృద్ధిలో భాగంగా
- ఇంటర్ అప్‌గ్రేడ్‌కు మాట



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యే జిఎంఆర్

**దేవరకద్ర, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** ఏడు దశాబ్దాల విద్యా వైభవాన్ని సాక్షిగా చేసుకుని పేరూరు జడ్‌పీహెచ్‌ఎస్ పాఠశాల వజ్రోత్సవ వేడుకలు ఆదివారం ఉత్సాహభరితంగా జరిగాయి. ఈ వేడుకతో గ్రామమంతా పండుగ వాతావరణంలో మునిగిపోయింది. వేలాదిమంది పూర్వ విద్యార్థులు,ఉపాధ్యాయులు,గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు ఒకే వేదికపై కలిసిన ఈ అరుదైన సందర్భం గ్రామ ఐక్యతకు ప్రతీకగా నిలిచింది. ఈ కార్యక్రమంలో భాగంగా పూర్వ విద్యార్థులు ఉదయం 6 గంటలకు ప్రభాతబేరీతో నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఉపాధ్యాయులతో పాటు గ్రామమంతా తిరిగారు. అంతరం పాఠశాల చేరుకొని 9:30 గంటలకు పాఠశాల ఆవరణలో వరుస లైన్ లో నిలబడి వందేమాతరం,జనగణమన, జయ జయహే తెలంగాణ గీతాలతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత నాడు చదువు నేర్పిన గురువులకు రెడ్ కార్పెట్ పరిచి పూర్ణకుంభంతో, పూలు వెదజల్లుతూ కోలాటాలతో సంపురంగా ఘన స్వాగతం పలికారు.ఈ వేడుకకు గ్రామస్తులు,పూర్వ విద్యార్థులు,గ్రామ సర్పంచ్ శృతి అరవింద్ కుమార్ రెడ్డి ఆహ్వానం మేరకు తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి, క్రీడలు, యువజన మత్స్య శాఖల మంత్రి వాకిటి శ్రీహరి,దేవరకద్ర శాసన సభ్యులు జి.మధుసూదన్ రెడ్డి హాజరయ్యా రు.ఈ సందర్భంగా జరిగిన మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ...75 ఏళ్ల క్రితమే విద్య అవసరాన్ని గ్రహించి పాఠశాల స్థాపించిన నేత కీర్తిశేషులు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కేకే రెడ్డికి దూరదృష్టి లేకపోయి ఉంటే ఈరోజు పేరూరు ఇంత ముందుండేది కాదని ,గ్రామ అభివృద్ధి చరిత్రను ఒక్కొక్కటిగా గుర్తు చేస్తూ మంత్రి మాట్లాడారు.నాడు రాష్ట్రంలో అనేక గ్రామాల్లో కరెంట్ రాకముందు...రోడ్లు లేకముందు.. ఆసుపత్రులు లేకముందే ఈ ఊరు విద్య కోసం పోరాడింది. అదే ఈరోజు పేరూరు ని ప్రత్యేకంగా నిలబెట్టింది అని వ్యాఖ్యానించా రు.ఆ దిశగా కృషి చేసిన కేకే రెడ్డి సేవలను గుర్తుచేస్తూ సభలో చప్పట్లు కొట్టించారు.అంతేకాక అదే కుటుంబం నుంచి నేడు సర్పంచ్‌గా శృతి అరవింద్‌రెడ్డి ఏకగ్రీవ ఎన్నికపై మంత్రి ప్రత్యేకంగా స్పందించారు. ఈరోజుల్లో రాజకీయాలు విభేదాలకు వేదిక అవుతున్నా.. ఇంత పెద్ద గ్రామంలో ఏకగ్రీవంగా సర్పంచ్‌ను ఎన్నుకోవడం చిన్న విషయం కాదు.. ఇది పేరూరు సంస్కృతి, ఐక్యతకు నిదర్శనం అని అన్నారు.ఇక అభివృద్ధి హామీలను మంత్రి స్పష్టంగా ప్రకటించారు.స్థానిక ఎమ్మె ల్యే జిఎంఆర్, కాంగ్రెస్ నాయకులు అరవింద్ కుమార్ రెడ్డి కోరిక మేరకు ఈ వేదిక మీదే చెబుతున్నా.. పేరూరుకు మినీ స్టేడియం ఖాయం. యువతకు క్రీడా వసతులు కల్పిస్తాం.ఈ పాఠశాలను ఇంటర్మీడియట్ స్థాయికి అప్‌గ్రేడ్ చేయడం నా బాధ్యత అని ధీమాగా చెప్పారు. అంతేకాక మంత్రి భావోద్వేగంతో ఇంత పెద్ద కార్యక్రమానికి ఈరోజు నేను రాకపోయి ఉంటే.. నా జీవితంలో ఒక గొప్ప క్షణాన్ని మిస్ అయ్యేవాడిని. పేరూరు చూపించిన ఈ ఐక్యత, ఈ విద్యాస్ఫూర్తి.. రాష్ట్రానికి ఆదర్శం అని చెప్పారు.అనంతరం ఈప్రాంత అభివృద్ధిలో ఎమ్మెల్యే జిఎంఆర్ పాత్రను కొనియాడుతూ... ఎవరు ఏది అడిగితే వారి కోసం కాదు..అడగకపోయినా అభివృద్ధికోసం కష్టపడే నాయకుడు జిఎంఆర్ అని ప్రశంసించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని ప్రస్తావిస్తూ విద్య, సంక్షేమం, అభివృద్ధి,మూడు రంగాల్లో తెలంగాణను -మిగతా3లో..



మాట్లాడుతున్న ఎమ్మెల్యే



మాట్లాడుతున్న మంత్రి



విద్యార్థినిలకు సైకిళ్లు అందజేస్తున్న మంత్రి, ఎమ్మెల్యే



ప్రమాదం జరిగిన స్థలం

## ఘోర రోడ్డు ప్రమాదం తల్లి,శిశువు మృతి

**అడ్డాకుల, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :** అడ్డాకుల మండల పరిధిలోని హెచ్ పి పెట్రోల్ బంక్ సమీపాన జాతీయ రహదారి 44ఘోర రోడ్డుప్రమాదం జరిగింది. ఆగి ఉన్న లారీని వెనకనుంచి కారు ఢీ కొట్టింది. కారులో ప్రయాణిస్తున్న తల్లి, కుమారుడు అక్కడికక్కడే మృతి చెందగా, భర్తకు తీవ్ర గాయాలైన సంఘటన చోటు చేసుకుంది. ప్రమాద ఘటనపై స్థానిక ఎస్సై శ్రీనివాసులు తెలిపిన వివరాల ప్రకారం వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం కంచిరావుపల్లి చెందిన ప్రకాష్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి కారులో దైవ దర్శనం నిమిత్తం యాదగిరిగుట్టకు నేడుఉదయం బయలుదేరినట్టు తెలిపారు.అడ్డాకుల శివారులోని హెచ్‌పీ పెట్రోల్‌బంక్ సమీపాన జాతీయ రహదారిపై తమిళనాడు రాష్ట్రానికి చెందిన అరటి పండ్ల లోడుతో ఆగి ఉన్న లారీని వెనకనుంచి ఢీ కొట్టడంతో ప్రమాదం జరిగిందన్నారు. కారులో ప్రయాణిస్తున్న నందినితో పాటు నాలుగు నెలల కుమారుడు కన్నయ్య అక్కడికక్కడే మృతి చెందగా, గాయపడిన భర్త ప్రకాష్ రెడ్డిని వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్టు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.





రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన తల్లి,కొడుకు

## ఘనంగా ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ప్రారంభోత్సవం

**ముఖ్యఅతిథులుగా పాల్గొన్న మంత్రి జూపల్లి, జెడి లక్ష్మీనారాయణ**

- వివరాలు 4లో..

# టీపీఎస్ కమిటీ పనితీరు ఇలా.. అభివృద్ధి సాధించేది ఎలా..

- వంగూరులో ఎలా ఉంది ...
- కమిటీ నియామకం ఎలా చేశారు
- ప్రశ్నించే వారికి కమిటీలో స్థానం లేదు




నిరుపయోగంగా ఉన్న మూత్రశాలలు

**వంగూరు,ఏప్రిల్ 19 ప్రభాతవార్త :** వంగూరు తెలంగాణ ప్రభుత్వం విద్యకు, వ్యవసాయానికి అధిక ప్రాముఖ్యత ఇస్తున్నది. ఈ రెండింటికి కమిషన్‌లను ఏర్పాటు చేసింది.విద్యా కమిషన్ చైర్మన్‌గా శ్రీ ఆకునూరి మురళీ రిటైర్డ్ ఐఏఎస్ నాయకత్వంలో విద్యాకమిషన్ ఏర్పాటు చేసింది.ఈ కమిషన్ విద్యలో అభివృద్ధి చెందిన వివిధ దేశాలు పర్యటించి సమగ్ర విద్యావిధానం రూపొందించారు.విద్యాకమిషన్ సూచన మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండు జిల్లాలలో ( 1 రంగారెడ్డి, 2.నాగర్ కర్నూల్) ఒక్కొక్క జిల్లాలో ఒక మండలం ( రంగారెడ్డి జిల్లాలో మంచాల మండలం, నాగర్‌కర్నూల్ జిల్లాలో వంగూరు) పైలట్ ప్రాజెక్టులుగా ప్రతి మండలంలో రెండు స్కూల్ లను ఎంపిక చేసింది.మంచాల మండలంలో మంచాల,ఆరుట్ల,వంగూరు మండలంలో వంగూరు, పోల్కంపల్లి పాఠశాలలను పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి ఉత్తర్వులు ఇచ్చింది.నాలుగు పాఠశాలలకు ఒక్కొక్క పాఠశాలలకు 15కోట్ల రూపాయలు మంజూరు చేసింది.ఎంపిక చేసిన పాఠశాలలలో ఆ ఆవాసం ( గ్రామం)లోని పాఠశాలలు అన్నీ ఒకే ప్రాంగణంలో, అన్ని రకాల మౌలిక వసతులు కల్పించి, అంతర్జాతీయ ప్రమాణలతో సెమి రెసిడెన్సియల్ విధానంలో పాఠశాలలు నిర్వహించాలి.దగ్గరలోని గ్రామాల నుండి పాఠశాల బస్సులలో ఉదయం 8 గంటలకు పాఠశాలకు విద్యార్థులని తీసుకురావాలి. వివిధ గ్రామాల నుండి వచ్చిన విద్యార్థులు పాఠశాలలో ఏర్పాటు చేసిన టిఫిన్ తిన్న తర్వాత 9 గంటలకు తరగతులు ప్రారంభం అవుతాయి. మధ్యాహ్నం పాఠశాలలోనే అందరు విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందిస్తారు.అనంతరం 4 గంటలకు విద్యార్థులకు ఇష్టమైన ఆటలలో పాల్గంటారు. 5 గంటలకు స్నాక్స్ ఇచ్చి పాఠశాల బస్సులలో సాయంత్రం 6 గంటలకు ఆయా గ్రామాలకు విద్యార్థులను చేరవేస్తారు.పాఠశాల ప్రాంగణంలో అందరు విద్యార్థులకు సరిపడా టిఫిన్, భోజనం, స్నాక్స్ వండి వడ్డించుటకు సెంట్రల్ కిచెన్, స్టోర్ రూమ్, భోజనశాల, మంచినీరు వండి వడ్డించుటకు వంట మాస్టారు, పనివారు ఉంటారు.ఈ ప్రాంగణంలో సెంట్రల్ కిచెన్, అందరు విద్యార్థులు ఒకేసారి భోజనం చేయుటకు వీలుగా భోజనశాల వంటి సివిల్ నిర్మాణాలు ఈ ప్రాంగణంలో నిర్మిస్తారు.అన్నిరకాల ఆటలకు జాతీయ స్థాయి క్రీడా ప్రాంగణాలు అభివృద్ధి చేస్తారు.ఈ టీపీస్ పాఠశాలకు ఒకే ఒక గేటు నిర్మించి సెక్యూరిటీ గార్డు కాపలా ఉంటాడు.పాఠశాల ప్రాంగణం మొత్తం సీసీ టీవీ పర్యవేక్షణలో ఉంటుంది.

**కమిటీ నియామకం...**

టీపీస్ పాఠశాలలో ఉండే 6 పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రుల కమిటీ ( ఎస్ఎంసి ) 30 మందితో వేస్తారు. ఈ ముప్పై మంది కమిటి నుండి విద్యావంతులు, సామాజిక స్పృహ కలిగిన వారిని గుర్తించి 6 గురిని చెక్ పవర్ కల్పించుటకు వీలుగా కమిటి నియమిస్తారు. ఈ కమిటీ (6) పాఠశాల ప్రధానోపాధ్యాయులు ( కన్వీనర్ )తో బ్యాంకులో అకౌంట్ తెస్తారు. టీపీస్ కు సంబందించిన ఆర్థిక -మిగతా3లో..





అసంపూర్తి నిర్మాణంతో దర్శనమిస్తున్న మూత్రశాలలు

# మహిళ ద్రోహి కాంగ్రెస్ పార్టీ

- బిజెపి జిల్లా అధ్యక్షుడు పి. శ్రీనివాస్ రెడ్డి
- కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం

**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :** మహిళా లోకం ద్రోహిగా కాంగ్రెస్ పార్టీ చరిత్రలో మిగిలిపోనుందని మహబూబనగర్ బిజెపి జిల్లా అధ్యక్షుడు పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు వ్యతిరేకంగా మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ వైఖరిని నిరసిస్తూ ఆదివారం భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడి ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం నుంచి తెలంగాణ చౌరస్తారకు ర్యాలీగా వచ్చి కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు పి.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మహిళా సాధికారత కోసం చట్టసభల్లో 33 రిజర్వేషన్ కల్పిస్తూ, మహిళా రిజర్వేషన్ బిల్లును తీసుకువస్తే కాంగ్రెస్ కూటమి కుట్రలు పని వ్యతిరేకంగా ఓటు వేసి బిల్లును అడ్డుకున్నదన్నారు. 40 ఏళ్లుగా మహిళా రిజర్వేషన్ కోసం ఎదురుచూస్తున్న మహిళల ఆశలు నెరవేరే సమయంలో కాంగ్రెస్ దుష్టశక్తులు బిల్లును అడ్డుకోవడంతో వారి ఆశలు అడియాశలయ్యాయని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ప్రతి బిల్లుకు కాంగ్రెస్ వ్యతిరేకించడం అజెండాగా పెట్టుకున్నదని ఆరోపించారు. ఆర్టికల్ 370 రద్దు బిల్లు, త్రిబుల్ తలాకు బిల్లు విషయంలోనూ కాంగ్రెస్ వ్యతి రేకిస్తూనే వచ్చిందన్నారు. దేశ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం ఏ బిల్లు తీసుకువచ్చిన రాజకీయ కోణంలో చూస్తూ దాన్ని వ్యతిరేకించడం లక్ష్యంగా పెట్టుకుందని విమర్శించారు. దీన్ని దేశ ప్రజలంతా గమనిస్తున్నారు. ప్రతి ఎన్నికలో ప్రజలు -మిగతా4లో..



దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బిజెపి నాయకులు



## వాటర్ ట్యాంక్‌ల నిర్మాణానికి భూమి పూజ



భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్

**గద్వాల ఏప్రిల్ 19, ప్రభాతవార్త :** తాగునీటి సమస్యలను తీర్చేందుకు 21వ వార్డ్,18వవార్డ్ లలో నూతన వాటర్ ట్యాంక్‌ల నిర్మాణానికి ఆదివారం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి భూమి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో అమృత్ పథకంలో భాగంగా నూతన వాటర్ ట్యాంక్‌లో ఏర్పాటు చేయడం జరుగుతుందని, గద్వాల పట్టణంలోని ప్రజలకు నీటి సమస్య లేకుండా తగు పనులను చేపడుతున్నట్లు తెలిపారు. దాదాపు 40 సంవత్సరాల దాకా ఎలాంటి నీటి సమస్య ఉండకుండా ప్రజలకు నీళ్లను పుష్కలంగా లభించే విధంగా కృషి చేయడం జరుగుతుందన్నారు. గద్వాలనియోజకవర్గం ప్రజల తరఫున సీఎం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తమ్ముల జయలక్ష్మి నరసింహులు యాదవ్,వైస్ చైర్మన్ శంకర్,మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్ బాబర్, కౌన్సిలర్స్ సులోచనమ్మ ,వెంకటమ్మ, ఆత్ వంటి భాస్కర్ వేదవతి వెంకటేశ్వర్ రెడ్డి,నరసింహులుయాదవ్, గోవిందు, చంద్రశేఖర్, సత్యం , మాజీ కౌన్సిలర్స్ మురళి, నరహరి శ్రీనివాసులు, శ్రీను ముదిరాజ్, నరహరి గౌడు, పూడూరు కృష్ణ ఇసాక్, మున్సిపల్ కమిషనర్,నాయకులు సాయి శ్యామ్ రెడ్డి, మకుర్, బంగి సుదర్శన్, రిజ్వాన్, ప్రవీణ్, లక్ష్మన్న, ముత్యాలరవి,ఇలియాస్, భీమప్ప, రామాంజనేయులు నాగేంద్ర యాదవ్, గంట రమేష్, కిరణ్, మోబిన్, అంజనేయులు,రామకృష్ణ, వరకుమారుడు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ సేవాభావంతో మెలగాలి

**చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ**



చలివేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే

**అచ్చంపేట, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** ప్రతిఒక్కరు సేవాభావంతో మెలగాలని సేవలోనే పరమాత్ముడు ఉంటాడని ఎమ్మెల్యే డా.వంశీకృష్ణ అన్నారు. ఆదివారం పట్టణంలో నేతాజీ చౌరస్తాలో టీఎన్జీవో సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండలు ఎక్కువ కావడంతో నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చే ప్రజలకు మంచినీరు మజ్జిగ అందించి ఉపశమనం కలిగిస్తున్న టీఎన్జీవో సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎండ నుండి ఉపశమనం పొందడానికి ఎప్పటికప్పుడు మంచినీరు తాగాలని ఆరోగ్యాన్ని రక్షించుకొని బాధ్యతగా ప్రజలు ఈ చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, మాజీ ఎంపీపీ రామనాథం, టీఎన్జీవో సభ్యులు గణేష్, లక్ష్మణ్, కంప శ్రీనివాసులు,హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



ఆర్థిక సహాయం అందజేస్తున్న మాజీ సర్పంచ్ రవిందర్

**లింగాల, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :** మండల పరిధిలోని అప్పాయి పల్లి గ్రామంలో మృతి చెందిన బాధిత కుటుంబానికిపరామర్శించి ఆర్థిక సహాయాన్ని ఆదివారం అందజేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు అప్పాయి పల్లి మాజీ సర్పంచ్ రవీందర్ నాయక్. వివరాలలోకి వెళితే అప్పాయిపల్లి గ్రామంలో కడియాకారి రామోజీ మృతి చెందాడు. విషయాన్ని తెలుసుకున్న మాజీ సర్పంచ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ.5వేలు,25 కెజిల బియ్యంను ఆయన అందించారు. మృతురాలి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గ్రామంలో ఎవరికి ఏ ఆపద వచ్చిన ఆదుకోవడానికి మనం మన బాధ్యత పేరిట మానవతా దృక్పథంతో ఆర్థిక సహాయం, బియ్యంను అందజేస్తున్నట్లు వెల్లడించారు. పేద కుటుంబంలో ఎవరైనా మృతిచెందితే వారి కుటుంబ సభ్యులకు మనం మన బాధ్యతలో భాగంగా ఆర్థిక సహాయం అందజేయడం స్ఫూర్తిదాయకమని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 2వ వార్డు సభ్యులు సునీతశ్రీను,సురేందర్ రావు, నరేష్, నెల్లికుదురు నరేష్, యాదగిరి సలేశ్వరం, కాట్రాజ్ రాజు, వేముల రాంచందర్, ప్రసాద్ నవీన్, శశిధర్, వేముల మల్లేష్, శంకర్,అశోక్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు రైతు భరోసా రెండో విడత నిధుల విడుదల, అవగాహన సదస్సులు

**గద్వాల ఏప్రిల్ 19, ప్రభాతవార్త :** జిల్లాలోని రైతులందరికీ ఆధునిక సాగు విధానాలపై అవగాహన కల్పించడం, ప్రభుత్వ సంక్షేమ ఫలాలను నేరుగా అందించడమే లక్ష్యంగా ఈనెల 20న మధ్యాహ్నం 3:00 గంటలకు జిల్లావ్యాప్తంగా అన్ని రైతు వేదికలలో "రైతు నేస్తం" కార్యక్రమం నిర్వహించబడుతుందని జిల్లా వ్యవసాయ శాఖాధికారి వీరప్ప ఆదివా రం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ నుం చి రెండో విడత "రైతు భరోసా" నిధులను బటన్ నొక్కి నేరుగా రైతుల ఖా తాల్లోకి జమ చేసే కార్యక్రమాన్ని రైతు వేదికల ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేయడం జరుగుతుం దన్నారు. భూసార పరీక్షల ప్రాముఖ్యత, సాయిల్ హెల్త్ వాలంటీర్ల ద్వారా రైతులకు అందే సేవలపై ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించబడుతుందన్నారు. రైతుల సమగ్ర సమాచారం, డిజిటల్ గుర్తింపు మరియు ప్రభుత్వ పథకాలు సులభంగా పొందేందుకు ఉపయోగపడే ఖిఅగ్రి స్టాక్ ఫార్మర్స్ రిజిస్ట్రీఖి నమోదు ప్రక్రియపై కూడా రైతులకు వివరించడం జరుగుతుందన్నారు. జిల్లాలోని అన్నదాతలందరూ తమ సమీపంలోని రైతు వేదికల వద్దకు పెద్ద సంఖ్యలో చేరుకుని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ జిల్లా వ్యవసాయ శాఖాధికారి కోరారు.

## డప్పు కళాకారుల సంఘం గోడపత్రిక ఆవిష్కరణ


**కోయిలకొండ ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** తెలంగాణ డప్పు కళాకారుల సంఘం రాష్ట్ర మహాసభల గోడపత్రికలు,కరపత్రికలను ఆ సంఘం రాష్ట్ర ,జిల్లా, మండల నాయకులు ఆదివారం మండల కేంద్రమైన కోయి లకొండలో అంబేద్కర్ విగ్రహం ముందు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ డప్పు కళాకారుల సంఘం న్యాయమైన డి మాండ్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వారు ప్రభు త్వానికి విజ్ఞప్తి చేశారు. ఈనెల 26న జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కళాభవ న్‌లో జరిగే డప్పు కళాకారుల సంగం రాష్ట్రమహాసభలను విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని మంత్రులు, ఎమ్మెల్యేలు హాజరవుతున్నారని వారు తెలిపారు. కోయిలకొండ మండలం నుంచి డప్పు కళాకారులు అధిక సంఖ్యలో తరలి వెళ్లాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలయ్య, జిల్లా అధ్యక్షులు కొండయ్య, మండల అధ్యక్షులు హరీష్, సంఘం నాయకుడు పానుగంటి నాగేష్, ఆంజనేయులు, పానుగంటి రాములు, నందు టైలర్ వడన్న, డప్పు నరసింహులు, అజయ్, రవికుమార్, పి. స్వామి, మహేష్, కురుమయ్య, హనుమంతు, రాములు తదితరులు పాల్గొన్నారు.



గోడపత్రికను ఆవిష్కరిస్తున్న దృశ్యం

## గుట్టమీది తండా వరకు నాసిరకంగా చేపడుతున్న రోడ్డు పనులు

**ఉప్పునుంతల, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :** ఉప్పునుంతల అచ్చంపేట ప్రధాన రహదారిలోని పిడబ్ల్యూ రోడ్డు నుంచి గుట్ట మీది తండా వరకు చేపడుతున్న రోడ్డు పనులు నాసిరకంగా కొనసాగుతున్నాయి. ట్రైబల్ వెల్ఫేర్ నిధుల నుంచి బీటీ రోడ్డు పనులు మంజూరు కాగా పనులను ప్రారంభించారు. సదర్ కాంట్రాక్టర్ నిరక్ష్యంతో రోడ్డు పనులు నత్తనడకన సాగుతున్నాయి. సంబంధిత శాఖ అధికారుల పర్యవేక్షణ లోపించడంతో నాసిరకం పనులు కొనసాగుతున్నట్లు తండావాసులు ఆరోపిస్తున్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని గిరిజన తండాకు కొనసాగుతున్న రోడ్డు పనులు నాసిరకం లేకుండా చేసే విధంగా సంబంధిత శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని గిరిజన వాసులు ఏకరువు పెడుతున్నారు.



నత్తనడకన సాగుతున్న గుట్టమీది రోడ్డు పనులు

# హిందూ ధర్మం విశిష్టతను తెలుసుకోవాలి

**బిజినేపల్లి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** హిందూ ధర్మం విశిష్టతను ప్రతి భారతీయుడు తెలుసుకోవాలని హిందువులంతా సంఘటితమైతే సమీప భవిష్యత్‌లో భారత్ విశ్వగురుస్థానంతో పూర్వవైభవాన్ని సంతరించుకోవడం ఖాయమని శ్రీగిరి అష్టలక్ష్మి క్షేత్ర వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీపూజ్యశ్రీ ఆచార్య కృష్ణానంద స్వామి పిలుపునిచ్చారు. మంగనూరు గ్రామంలో ఆదివారం హిందూ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై శ్రీ ఆచార్య కృష్ణానంద స్వామి భక్తులను ఉద్దేశించి మాట్లాడారు. హిందువులంతా ఐక్యత ఉండాలని మన ధర్మాన్ని మనం మరిచి పోకూడదని చెప్పారు. సంస్కృతి సాంప్రదాయాలను పట్టించుకోకుండా ఎక్కడ సంతోషం ఉన్నదో అక్కడ సుఖాల కోసం తాపత్రయ పడడం సరికాదు అన్నారు. 84 జీవులలో ఒకటైన మనం జ్ఞానాన్ని కలిగి ఉన్నామని, మన పిల్లలను మనం ఎల్లప్పుడూ గమనిస్తూ మంచి దారిలో నడిచేలా చూడాలన్నారు. హిందూ ఆడబిడ్డలు లవ్ జిహాద్ చేతిలో మోసపోతున్నారని, వారి వలలో ఆడబిడ్డలు పడకుండా వారిని తల్లిదండ్రులు చైతన్యవంతులను చేయాలని సూచించారు. సరైన సమయంలో మన పిల్లలకు వివాహాలను జరిపిద్దాం అని, కుటుంబ నియంత్రణ కేవలం హిందువులకి ఎందుకని ప్రశ్నించారు. ఆశ్రమ పాఠశాలల్లో చదివించి సంస్కృతి సాంప్రదాయాలను నేర్పిద్దామని స్వదేశీ వస్తువులను వాడాలని కోరారు. హిందూ ధర్మం సంస్కృతి సనాతనమైనది. అది కేవలం గతం కాదు, ఈ దేశపు వర్తమానం అలాగే భవిష్యత్తు కూడా. నేటి వేగవంతమైన ప్రపంచంలో మన మూలాలను గౌరవించుకుంటూ, ఐకమత్యంతో ముందడుగు వేయాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. ముఖ్య వక్తగా హాజరైన చామర్తి దేవేందర్ రాజు మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయం సేవక్‌సంఘ్ ఈ సమ్మేళనాల ద్వారా ఐదు ముఖ్యమైన జీవన సూత్రాలను, అవే పంచపరివర్తన్ అంటే సామాజిక సమరసత, కుటుంబ ప్రభోధన్, పౌరవిధులు, స్వదేశీ, పర్యావరణ పరిరక్షణ అనే ఐదు సూత్రాల ద్వారా సమాజంలో మార్పు జరగాలని వాటన్నింటితో కూడిన బలమైన సమాజం రావాలని కోరారు. కులం,వర్గం, ప్రాంతం, భాష పేరుతో విడిపోవడం మన బలహీనత కాకూడదని"గడప లోపల కులం గడప దాటితే హిందువులం" అనే నినాదం మన గుండెల్లో ప్రతిధ్వనించాలి అని పిలుపునిచ్చారు. పర్యావరణాన్ని కాపాడుదామని స్వదేశీ వస్తువులనే వాడదామని లేదంటే స్వాతంత్రానికి ముందు జీవించిన జీవితాన్ని గడపాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రతి ఇంటి నుండి ఒక ఆర్ఎస్ఎస్ స్వయం సేవక్ తయారైతే ఈదేశం ఎంతో ఎదుగుతుందన్నారు. కులం పేరుతో కాకుండా హిందుత్వం పేరుతో కార్యక్రమాలను జరుపుకోవాలని కోరారు. హిందూ సంస్కృతిక సాంప్రదాయాలను చిన్నప్పటినుండే చిన్నపిల్లలకు సరైన పద్ధతిలో తెలియజేయాలన్నారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ వందేళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండి కొనసాగుతుందని, వందేళ్ల పూర్తి చేసుకున్న ఏకైక సంస్థగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ చరిత్రలో నిలిచిపోతుందన్నారు. హిందూ సమ్మేళనం సభ ద్వారా మరోసారి పౌరుల్లో ప్రేరణాశక్తిని రగిలించినట్లయ్యిందన్నారు. మన మధ్య ఎన్ని అంతరాలు ఉన్నా, సమాజహితం కోసం వాటన్నింటినీ పక్కన పెట్టాలి. విభజనలను వీడి, విద్వేషాలకు తావు లేకుండా, ఒకరికొకరు తోడుగా నిలిచే సమసమాజాన్ని నిర్మించడమే ఈ సమ్మేళనాల ముఖ్య ఉద్దేశ్యం అన్నారు . హిందూ ధర్మం అనే సముద్రంలో మనమంతా చిన్న చిన్న బిందువులం, ఆ బిందువులన్నీ కలిస్తేనే ఒక మహా ప్రవాహం ఏర్పడుతుంది. ఆ ప్రవాహమే మన సంస్కృతిని, సంప్రదాయాలను భావి తరాలకు అందిస్తుంది అని చెప్పారు. కార్యక్రమంలో సభాధ్యక్షులుగా మాంకాల నగేష్, సర్పంచ్ జాలం నాగయ్య యాదవ్, కార్యదర్శి తిమ్మగాళ్ల శ్రీను, మహిళా వక్తగా ధనాల పూర్ణిమ, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ కార్యకర్తలు, హిందూ సంఘాల సభ్యులు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



భక్తులను ఉద్దేశించి మాట్లాడుతున్న శ్రీ ఆచార్య కృష్ణానంద స్వామి



హిందూ సమ్మేళనంలో పాల్గొన్న హిందూ బంధువులు

# జర్నలిస్టులను ఆదుకుంటాం : మాజీ ఎమ్మెల్యే

**15 లక్షల ఉచిత ఇన్సూరెన్స్ చేయించి ,జర్నలిస్టులకు బాండ్లు అందజేసిన ఎమ్మెల్యే**

**కోయిలకొండ ఏప్రిల్ 19 ప్రభాతవార్త :** కోయిలకొండ మండలంలో వివిధ పత్రికలలో విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టులకు ఆదివారం మండల కేంద్రమైన కోయిలకొండలో నారాయణపేట మాజీ ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డి తన సొంత నిధులతో 15 లక్షల ఉచిత ఇన్సూరెన్స్ చేయించి జర్నలిస్టులకు బాండ్లు అందించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులను గౌరవిస్తూ వారిని ఆదుకోవడం జరుగుతుందన్నారు. మాజీ ఎమ్మెల్యే జర్నలిస్టులకు 15 లక్షల ఉచిత ఇన్సూరెన్స్ చేయించడంతో జర్నలిస్టులు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. జర్నలిస్టు వృత్తిలో దాదాపుగా కోయిలకొండ మండలంలో 20 సంవత్సరాల నుంచి కొనసాగుతున్న ఎవరు కూడా పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. నారాయణపేట మాజీ ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డి మా వృత్తికి విలువనిస్తూ మమ్మల్ని ఆదుకోవడానికి ఉచిత ఇన్సూరెన్స్ చేయించినందుకు ఆయనకు ఎప్పటికి రుణపడి ఉంటామని మండల జర్నలిస్టులు అన్నారు. ఇంత కాలానికి మమ్మల్ని గుర్తించిన మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి కి మండల జర్నలిస్టులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బి కృష్ణ, మండల సింగిల్ విండో మాజీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మండల టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు భీమ్ రెడ్డి, మండల టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేతలు మోదీపూర్ రవి, మల్లయ్య యాదవ్, షమీం, గార్లపాడు సర్పంచ్ ఆంజనేయులు, కే రాజు, పి లక్ష్మీ నారాయణ గౌడ్, ఎం భరత్ కుమార్, మాజీ ఎంపిటిసి ఆంజనేయు లు యాదవ్, మాజీ ఎంపిటిసి రాజేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ రాము తదితరులు పాల్గొన్నారు.



జర్నలిస్టులకు ఇన్సూరెన్స్ బాండ్లు అందజేత

## ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించాలి

**సర్పంచ్ అల్వాల శిరీష రాజశేఖర్ రెడ్డి**



ఉచింతంగా మందులు అందజేస్తున్న సర్పంచ్ శిరీష

**మల్దకల్ ఏప్రిల్ 19,ప్రభాతవార్త :** గ్రామంలో ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించాలని పెద్దపల్లి గ్రామ సర్పంచ్ అల్వాల శిరీష రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం మల్దకల్ మండలం, పెద్దపల్లి గ్రామంలో డాక్టర్. వినయ్ న్యూరో హాస్పిటల్ వారి సహకారంతో గ్రామ సర్పంచ్ అధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శిరీష మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని, చిన్నపాటి అనారోగ్యం సంభవించిన డాక్టర్లను సంప్రదించి తగిన చికిత్స పొందాలని గ్రామస్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నందిమల్ల వినయ్ కుమార్, ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## మంత్రిని ఎమ్మెల్యేని కలిసిన సర్పంచ్



మంత్రిని, ఎమ్మెల్యేను కలిసిన సర్పంచ్

**దేవరకద్ర, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** కౌకుంట్ల సర్పంచ్ నరేష్ కుమార్ రాష్ట్ర మంత్రివర్యులు వాకిటి శ్రీహరి, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కౌకుంట్ల సర్పంచ్ నరేష్ కుమార్‌ను ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి,మంత్రి వాకిటి శ్రీహరి ఆత్మీయంగా పలకరించారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి అవసరమైన సహాయ సహకారం అందించాలని సర్పంచ్ కోరగా మంత్రి, ఎమ్మెల్యే, సానుకూలంగా స్పందిస్తూ, సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# ఏరులై పారుతున్న నాటుసారా, నల్ల బెల్లం

**ప్రజా పాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమం పట్ల నిర్లక్ష్యం చేస్తున్న ఎక్సైజ్ అధికారులు**



సర్పంచ్ జిల్లెల జగత్ రెడ్డి

**ఉప్పునుంతల, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మండలంలో ఎక్సైజ్ శాఖ అధికారులు కార్యక్రమం నిర్వహించక పోవడం పటన్ల పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం పట్ల వారు పూర్తిగా నిరక్ష్యం చేస్తున్నారని మండలంలో ప్రజా ప్రతినిధులు విమర్శిస్తున్నారు. మొక్కుబడిగా కేవలం ఉప్పరి పల్లి గ్రామంలో నిర్వహించి చేతులు దులుపుకున్నారు. మండలంలో విచ్చలవిడిగా నాటుసారా, నల్ల బెల్లం, బెల్టు షాపుల బెడదతో ఆందోళన గురవుతున్న ప్రజలకు అవగాహన కల్పించాల్సిన ఎక్సైజ్ శాఖ అధికారులు అడ్రస్ లేకపోవడం చాలా విడ్డూరంగా ఉందని మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులు వాపోతున్నారు. మండలంలోని అయ్యవారిపల్లి, పిరట్వాన్ పల్లి, సూర్య తండా, వెల్టూర్, పెనిమెళ్ళ గ్రామంలో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు జోరుగా సాగుతున్న మండల ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శలు చేస్తున్నారు. ఈ నెల 16 న మండల స్థాయిలో జరిగిన సమావేశానికి హాజరు కాకపోవడంతో ఎక్సైజ్ శాఖ అధికారులు పూర్తి గా నిరక్ష్యం చేస్తున్నారని అయ్య వారి పల్లి సర్పంచ్ జిల్లెల జగత్ రెడ్డి సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని స్థానిక ఎక్సైజ్ అధికారుల పై చర్యలు తీసుకోవాలని సర్పంచు జిల్లెల జగత్ రెడ్డి కోరారు.

**నేడు పెనిమిళ్ళలో మద్యం విక్రయాలపై ప్రత్యేక సమావేశం ..**

మండలంలోని పెనిమిళ్ళ గ్రామంలో గ్రామ సర్పంచ్ మెడ సాని శ్రీలత విజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో మద్యం విక్రయాలను నిలిపివేయాలని, బెల్టు షాపులను తొలగించకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరిస్తూ సమావేశం నిర్వహించడం జరుగుతుందని సర్పంచు మెడసాని శ్రీలత విజేందర్ రెడ్డి హెచ్చరించారు. ఎక్సైజ్ శాఖ అధికారుల అలసత్వంతో గ్రామాలలో ఏరులై పారుతున్న నాటు సారా, బెల్టు షాపులు, నల్ల బెల్లం విక్రయాల పట్ల నిరక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. ఎక్సైజ్ శాఖ అధికారుల నిరక్ష్యానికి నేడు పెనిమిళ్ళ లో జరిగే సమావేశానికి నిదర్శనమని చెప్పవచ్చు. ఏది ఏమైనప్పటికీ మండలంలో ఎక్సైజ్ శాఖ అధికారుల అలసత్వంతో పెట్రేగిపోతున్న బెల్ట్ షాపుల బెడద, నల్ల బెల్లం వ్యాపారం,నాటు సారా నిషేధం పై సర్పంచులు ఏకంగా రంగ ప్రవేశం చేయడం ఎక్సైజ్ శాఖ అధికారుల నిరక్ష్యానికి నిదర్శనం అని చెప్పవచ్చు.

## కుక్కల దాడిలో లేగ దూడ మృత్యువాత

**ఉప్పునుంతల, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :** కుక్కల దాడిలో లేగ దూడ మృతిచెందిన ఘటన మండలంలోని కాంసానిపల్లి గ్రామంలో ఆదివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన బొల్లు సత్యానారాయణ అనే పాడి రైతుకు చెందిన లేగ దూడపై కుక్కలు దాడి చేయడంతో మృతి చెందింది. అలాగే ఇటీవలి కాలంలో బొల్లు బాలయ్యకు చెందిన లేగ దూడలను, చీమర్ల యాదయ్యకు చెందిన మేక పిల్లలను ఊర కుక్కలు చంపినట్లు గ్రామస్తులు తెలిపారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వపరంగా ఆదుకోవాలని రైతులు కోరారు.



# మొక్కజొన్న కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని బిఆర్ఎస్ డిమాండ్

**వంగూరు,ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం నేటికీ మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయకపోవడం ఏమిటని బిఆర్ఎస్ నాయకులు ప్రశ్నించారు. ఆదివారం వంగూరు మండల పరిధిలోని రంగాపూర్ సింగిల్ విండో కార్యాలయం ముందు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని బిఆర్ఎస్ నాయకులు ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ నాయకులు మందా రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నమని చెప్పుకుంటున్న ప్రభుత్వం రైతన్న సాగుచేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడంతో రైతులు పండించిన పంటను ఎక్కడ విక్రయించాలో తెలియక అవస్థపడుతున్నారని పేర్కొన్నారు. రైతుకు అండగా ఉండి రైతు పండించిన పంటలకు గిట్టుబాటుధర కల్పించి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసి రైతులకు న్యాయం చేయాలని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు అంకు సురేందర్, నరసింహారెడ్డి, సాయి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంద రాజేందర్ రెడ్డి

# మంచినీటి సరఫరాలో మంత్రికి ప్రమేయం లేదు : బిజెపి నేతలు

**ఆత్మకూర్ ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** ఆత్మకూరు మండలంలోని దేవరపల్లిగ్రామంలో మంచినీటి సమస్య పరిష్కరించే విషయంలో మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరికి ఎలాంటి సంబంధం లేదని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంబాలపురం రాము, ఆత్మకూరు మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ అశ్విని కుమార్ మండల బిజెపి అధ్యక్షులు అశోక్ భూపాల్ యాదవ్ తదితరులు వెల్లడించారు. ఈ మేరకు ఆదివారం రోజు పట్టణంలోని ప్రభుత్వ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మండలంలోని దేవరపల్లి గ్రామంలో గడచిన 30 సంవత్సరాలుగా రైల్వే ట్రాక్ మూలంగా ఒక కాలనీకి మంచినీటి సరఫరా జరగడం లేదని మహబూబ్నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మ దృష్టికి తీసుకువెళ్లడంతో కేంద్ర రైల్వే శాఖ అధికారులతో తక్షణమే చర్చించి మంచినీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు మాత్రం రాష్ట్ర మంత్రి ద్వారానే మంచినీటి సమస్యని పరిష్కరించినట్లుగా చెప్పుకోవడం సిగ్గుచేటని వారు పేర్కొన్నారు. దేవరపల్లి గ్రామ నడిబొడ్డున రైల్వే ట్రాక్ ఏర్పడ మూలంగా ఒకవైపు ఉన్నటువంటి కాలనీకి మంచినీటి సరఫరా జరగకపోవడంతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పలుమార్లు ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువెళ్లినప్పటికీ చర్యలు చేపట్టలేదని తద్వారా పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణమ్మ దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే కేంద్ర రైల్వే అధికారులతో చర్చించి తక్షణమే మంచినీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలంటూ కిందిస్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతోనే పనులు ప్రారంభించినట్లుగా వారు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో కొనసాగిన పనులను తామే చేశామంటూ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రచారం చేసుకోవడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. గ్రామస్థాయిలో కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో కొనసాగుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాల్సిన అవసరం బిజెపి కార్యకర్తలపై ఎంతైనా ఉందని వారు అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి పనులను తాము చేసినట్లుగా చెప్పుకోవడాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు మానుకోవాలని లేనిపక్షంలో రాబోయే ఎంపీటీసీ మరియు జెడ్పీటిసి ఎన్నికల్లో తగిన విధంగా బుద్ధి చెప్పేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు జితే శ్రీనివాసులు, ఆత్మకూరు పట్టణ అధ్యక్షులు మండల సురేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు ముదిరాజ్ మైనారిటీ నాయకులు సన్మాన తదితరులతో పాటుగా పలువురు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి నాయకులు

## సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

**వడ్డేపల్లి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :** అలంపూర్ నియోజకవర్గం వడ్డేపల్లి మండలం రామాపురం గ్రామ పరిధిలోని కుర్వ విజయుడుకి రూ. 55,000/చెక్కును అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వడ్డేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బంగారు రామకృష్ణారెడ్డి, రామాపురం జగన్ గౌడ్ బాధితుడితో మాట్లాడుతూ ప్రజాపాలనలో ఆరోగ్య ఖర్చులు నిమిత్తం ఇచ్చే ప్రక్రియ నిరంతరం కొనసాగుతూనే ఉంటుందని తెలిపారు. ప్రజాపాలనలో పేదలను ఆదుకోవాలని, అందరూ ఆరోగ్యంగా కుటుంబ సభ్యులందరితో ఆనందంతో గడపాలన్న ఉద్దేశంతోనే ఈ ప్రజా పాలన కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. అనంతరం చెక్కును తీసుకున్న రామాపురం కురువ విజయుడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, అలంపూర్ మాజీ శాసనసభ్యులు ఏఐసీసీ కార్యదర్శి డా. ఎస్.ఏ.సంపత్ కుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బంగారు రామకృష్ణారెడ్డి, శ్రీశ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయ ధర్మకర్త రామాపురం జగన్ గౌడ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## వడ్లు కొనుగోలు చేయాలని రైతుల ఆందోళన

**మదనాపురం, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :** వడ్ల ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే చేపట్టాలని మాజీ జడ్పీటీసీ కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కల్లాల్లో నిల్వ ఉన్న వడ్లను సకాలంలో కొనుగోలు చేయకపోవడంతో ధాన్యం నానే పరిస్థితి ఏర్పడిందని ఆయన తెలిపారు.


మాట్లాడుతున్న మాజీ జడ్పీటీసీ కృష్ణయ్య

దీనివల్ల రైతులు ఆర్థికంగా మానసికంగా ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే పంటల కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి రైతులను ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోకపోతే రైతుల ఆందోళన మరింత తీవ్రమవుతాయని హెచ్చరించారు. కొనుగోలు కేంద్రాల్లో ప్రారంభించకపోవడం కనీసం గన్నీ బ్యాగులు కూడా సమర్పించకపోవడం ప్రభుత్వం నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం అన్నారు. పంటలు సకాలంలో కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు యాదగిరి, సర్పంచ్ మల్లేష్, పట్టణ అధ్యక్షుడు ఆవుల బాలకృష్ణ, నాయకులు చాంద్ పాషా, ప్రవీణ్ రెడ్డి, మాసన్న, దేశి వెంకటన్న యాదవ్, మనోజ్ కుమార్, శివ శంకర్, రామచందర్, రాములు గౌడ్, శాంతమూర్తి, చింతకాయల శీను, చరణ్, నరసింహ, రాజు, ఎల్లన్న, బాలకృష్ణ, కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలో ఉపాధి హామీ పథకంలో అక్రమాలు

**నారాయణపేట, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా ఉట్కూరు మండలం బిజ్వార్ గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో అక్రమాలు జరుగుతున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ ఆంజనేయులు కూలీలు పని చేయకపోయినా వారి పేర్లపై మస్టర్లు నమోదు చేసి డబ్బులు తీసుకుంటున్నట్లు బాధితులు చెబుతున్నారు. బోయ జయమ్మ, బోయ ఆంజనేయులు కుటుంబం పేర్లపై కూడా డబ్బులు వచ్చినట్లు చూపించి, వాటిని ఇవ్వాలని ఒత్తిడి తెచ్చినట్లు ఆరోపణలు ఉన్నాయి. వాస్తవానికి వారు బొంబాయిలో వలస కూలీలుగా ఉన్నప్పటికీ, వారి పేర్లపై సుమారు రూ.5,000 తీసుకున్నారని, ఇంకా రూ.7,300 ఇవ్వాలని బెదిరింపులు చేస్తున్నాడని బాధితులు పేర్కొన్నారు. డబ్బులు ఇవ్వకపోతే భవిష్యత్తులో ఉపాధి పనులు ఇవ్వబోమని హెచ్చరించినట్లు తెలిపారు. ఈ విషయంపై పలుమార్లు మండల అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తున్నారు. జిల్లా కలెక్టర్‌కు ప్రజావాణిలో ఫిర్యాదు చేసినా, పై అధికారుల ఆదేశాలు ఉన్నప్పటికీ విచారణ జరగలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫీల్డ్ అసిస్టెంట్‌పై పత్రికల్లో కూడా ఆరోపణలు వచ్చినా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ ఘటనపై సమగ్ర విచారణ చేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## సమ్మె విచ్ఛిన్న కర చర్యలు ఆపాలి

**కార్మిక సంఘాలతో చర్చించి సమస్యలను పరిష్కరించాలి**

**టిఎస్ ఆర్టిసి, ఎస్‌డబ్లుఎస్ డిమాండ్**

**అచ్చంపేట, ఏప్రిల్, 19 ప్రభాతవార్త:** స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ సిఐటియు అనుబంధం ఆధ్వర్యంలో ఆదివారం అచ్చంపేట ఆర్టీసీ డిపో ముందు ఆర్టీసీ కార్మికుల సమ్మె విచ్ఛిన్న కర చర్యలను ఆపాలని గేటు ముందు నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్ డబ్ల్యూ ఎఫ్ రీజియన్ కార్యదర్శి ఎస్.వెంకటయ్య, సిఐటియు జిల్లా నాయకులు జి.పర్వతాలు మాట్లాడారు. ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న


కార్మికులతో కలిసి కరపత్రాలు విడుదల దృశ్యం

అణిచివేత ధోరణి టిఎస్ఆర్టిసి స్టాఫ్ ఫైండ్ వర్కర్స్ ఫెడరేషన్ సిఐటియు అచ్చంపేట డిపో కమిటీ తీవ్రంగా ఖండించింది. ఆర్టీసీ విద్యుత్ బస్సులను నిర్వహించేలా విధానంలో మార్పు చేసి కార్మికుల ఉద్యోగాలకు భద్రత కల్పించాలని ఎస్‌డబ్ల్యూఎఫ్ డిమాండ్ చేసింది. సంస్థ కోసమే పనిచేస్తున్న ఆర్టీసీ కార్మికుల పట్ల ప్రభుత్వ వైఖరి కుట్రపూరితంగా ఉంది అన్నారు. ఈ ప్రభుత్వానికి 40 వేల ఆర్టీసీ కార్మికుల కుటుంబాలు ప్రజల లాగా కనిపించకపోవడం విచిత్రం అన్నారు. వెంటనే ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఆర్టీసీ సంఘాలను చర్చలకు పిలిచి సమస్యలను పరిష్కారం చేయాలని అన్నారు. లేదంటే ఈనెల 23వ తారీకు నుండి జరిగే సమ్మెను ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌డబ్ల్యూఎఫ్ నాయకులు, గోపాల్, ఆర్టీసీ కార్మికులు పాల్గొన్నారు.


## నేడు దేవరకద్రకు ఎమ్మెల్యే రాక...

**దేవరకద్ర, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** నేడు దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రానికి రానున్నారని దేవరకద్ర మండల అధ్యక్షులు అంజిల్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఉదయం 9:00 గంటలకు దేవరకద్ర మండలం గూర కొండ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభిస్తారు. అదేవిధంగా ఉదయం 9:45 నిమిషాలకు దేవరకద్ర మండలం నాగారం గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తారు. ఉదయం 10:30 గంటలకు దేవరకద్ర మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ లో వరి మరియు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తారు. ఉదయం 11:30 గంటలకు దేవరకద్ర మండలం గోపన్ పల్లి గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభిస్తారని మండల అధ్యక్షులు అంజిల్ రెడ్డి అన్నారు. కార్యక్రమానికి మున్సిపాలిటీ చైర్మన్ ,వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, సర్పంచులు, ముఖ్య నాయకులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ ఎన్ఎస్‌యుఐ మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రతి ఒక్కరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల అధ్యక్షులు అంజిల్ రెడ్డి అన్నారు.


అంజిల్ రెడ్డి

## వ్యాపార సముదాయాలలో అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

**ఆత్మకూర్ ఏప్రిల్ 19, ప్రభాతవార్త;** వ్యాపార సముదాయాలలో అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆదివారం రోజు ఆత్మకూర్ అగ్నిమాపక సిబ్బంది వ్యాపారస్తులకు తగు సూచనలు సలహాలు చేశారు. అగ్గిమాపక వారోత్సవాల్లో భాగంగా ఆదివారం రోజు పట్టణంలోని పలు వ్యాపార సముదాయాలలో అగ్నిమాపక సిబ్బంది తరలివెళ్లి ప్రమాదాల సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై


అగ్నిమాపక శాఖ సూచనలు చేస్తున్న దృశ్యం

పలు సూచనలు చేశారు. ప్రధానంగా అగ్నిప్రమాదం సంభవించినప్పుడు కేవలం మెట్లపై భాగాల నుండి మాత్రమే తప్పించుకునేందుకు ప్రయత్నాలు కొనసాగించాలని లిఫ్టులు వాడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అజ్ఞాపక శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న వారోత్సవాలలో ఆత్మకూరు అగ్నిమాపక శాఖ సిబ్బంది గత వారం రోజులుగా నిర్వహిస్తున్న అగ్ని ప్రమాదాల నివారణ పై అవగాహన సదస్సుకు విశేషంగా ప్రజలు ఆకర్షితులవుతున్నారని అజ్ఞాపక శాఖ అధికారి సంజీవరెడ్డి ప్రభాతవార్తకు తెలిపారు. వ్యాపార సముదాయాలలో అగ్నిమాపక శాఖ సూచించిన ఏర్పాట్లు చేయాలని ఫైర్ సేఫ్టీ నిర్వహించుకుంటేనే ప్రమాదాలను నివారించవచ్చుని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అతిమాపక శాఖ సిబ్బంది భానుచందర్, వెంకట నరసయ్య, నర్సింహారెడ్డి తదితరులతో పాటుగా పలువురు పాల్గొన్నారు.

## పేరూరు స్ఫూర్తి.. రాష్ట్రానికి మార్గదర్శి...

**మొదటి పేజీ తరువాయి భాగం.**

ముందంజలో నిలబెట్టే దిశగా ప్రభుత్వం దూసుకెళ్తోంది అని పేర్కొన్నారు. టీచర్లకు పెద్దఎత్తున బదిలీలు, ప్రమోషన్లు ఇవ్వడం ద్వారా విద్యా వ్యవస్థలో మార్పు తీసుకొచ్చామని తెలిపారు. పేద విద్యార్థులకు నాణ్యమైన బియ్యం, మెరుగైన వసతులు అందించడం ప్రభుత్వం కట్టుబాటని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నిర్వాహకులకు, గ్రామ ప్రజలకు మంత్రి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

విద్యే పేరూరి బలం... డైమండ్ జూబ్లీ వేడుకల్లో ఎమ్మెల్యే జిఎంఆర్ "పేరూరు జడ్పీహెచ్ఎస్ పాఠశాల 75 ఏళ్ల డైమండ్ జూబ్లీ వేడుకల్లో దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ 1950లోనే విద్య ప్రాధాన్యతను గుర్తించి పాఠశాల స్థాపించిన గ్రామ పెద్దలు, ముఖ్యంగా కేకే రెడ్డి సేవలు చిరస్మరణీయం అన్నారు. పాఠశాలలో మ్యాథమెటిక్స్ ల్యాబ్ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. అలాగే మినీ స్టేడియం కోసం మంత్రి వాకిటి శ్రీహరిని కోరగా, మంత్రి మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ప్రభుత్వం విద్యాభివృద్ధికి కట్టుబడి ఉందని, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అనంతరం వివిధ గ్రామాల నుంచి వచ్చే విద్యార్థులకు 60 సైకిళ్లను పంపిణీ చేశారు. రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (టిజిసిపిసిఆర్) చైర్‌పర్సన్ మాజీ ఎమ్మెల్యే కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ...


పాఠశాల వజ్రోత్సవ వేడుకలు జెండా ఊపి ప్రారంభిస్తున్న దృశ్యం

పేరూరు పాఠశాలకు తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఎంతో అభివృద్ధి చేశానని, నేడు 75 వసంతాలు జరుపుకోవడం సంతోషంగా ఉందని రానున్న రోజుల్లో శతజయంతి ఉత్సవాలు కూడా జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌకుంట్ల మండల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, కౌకుంట్ల సర్పంచ్ నరేష్ కుమార్, దేవరకద్ర మార్కెట్ కమిటీ చైర్మన్ కథలప్ప, కురుమూర్తి దేవస్థాన చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, ముచ్చింతల సర్పంచ్ వెంకటేశ్వర రెడ్డి, ఇస్రంపల్లి సర్పంచ్ కృష్ణయ్య, ఎంపీడీవో శివప్రసాద్, ఇన్చార్జి ఎంఈఓ మంజులత మరియు పూర్వ విద్యార్థులు, నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.



మంత్రికి మెమెంటో అందజేస్తున్న దృశ్యం


హాజరైన అధికారులు, మహిళలు, పూర్వ విద్యార్థినీ, విద్యార్థులు

## టీపీఎస్ కమిటీ పనితీరు ఇలా.. అభివృద్ధి సాధించేది ఎలా..

**మొదటి పేజీ తరువాయి భాగం.**

లావాదేవీలను చెక్ ద్వారా జరుపుతారు.

**వంగూరులో కమిటీ...**

అన్ని పాఠశాల నుండి తమకు అనుకూలంగా ఉన్నవారిని ప్రధానోపాధ్యాయులు, అస్టెంట్ నోడల్ ఆఫీసర్ కలిసి కమిటీ ఏర్పాటు చేసినారు. పాఠశాల ఎస్ఎంసి సమావేశం నిర్వహించి ప్రతి పాఠశాల నుండి 5 సభ్యులకు అవకాశం ఇవ్వాలి. అలా కాకుండా తాము చెబితే వినే వారు కమిటీలో వచ్చు నట్లు, ప్రశ్నించే వారు రాకుండా జాగ్రత్త పడ్డారు. అనామాకులకు చెక్ పవర్ వచ్చునట్లు అనుసరించారు.

**టీపీఎస్‌లో నియామకాలు...**

టీపీఎస్‌లో నియామకాలు నోటిఫికేషన్ ఇచ్చి గ్రామంలో మండలంలో పత్రికా ప్రకటన చేయాలి. ఇంటర్వ్యూ విద్యా కమిషన్ నియమించిన వారితో నిర్వహించిన తర్వాత మెరిట్ లిస్ట్ ప్రకటించిన తర్వాత నియామకం ఉత్తర్వులు ( తాత్కాలిక ) ఇవ్వాలి. వారు పని విధానం అనుసరించి కొనసాగించే అధికారం టీపీస్ ఎస్ఎంసి కమిటీకి ఉంటుంది. సరిగా పనిచేయకుంటే కమిటీ తీర్మానం చేసి తొలగించడం జరుగుతుంది. నియామకమైన జీతాలు టీపీస్ అమోంట్ నుండి చెల్లిస్తారు.

**టీపీఎస్ వంగూరులో నియామకాలు....**

మొట్ట మొదటి నియామకం సైట్ ఇంజనీర్ ఎలాంటి నోటిఫికేషన్ లేకుండా గ్రామంలో ఎవరికీ తెలియకుండా విద్యా కమిషన్ ఆఫీస్‌లో నిర్వహించి అనుయాయులకు ఇప్పించుకున్నారు. మిగతా నియామకాలు ఇంటర్వ్యూ లు నిర్వహించి మెరిట్ లిస్ట్ ప్రకటించ కుండా నియమించి తర్వాతి వాటిని వారి ఇష్టాను సారం ఎంపిక చేసుకొనుచున్నారు. కేవలం ఆమోదం కోసం తర్వాత మెరిట్ ఉన్న అభ్యర్థులు అని చెప్పి కమిటీ చే ఆమోదం అయ్యో విధంగా వ్యవహరిస్తున్నారు. నియమించుకొన్న వారు ప్రశ్నించే తత్తం ఉంటే వారిని కమిషన్ దృష్టికి తెచ్చి వారిని తొలగించే విధంగా చేస్తారు. టీపీస్ వంగూరులో సైట్ సూపర్ వైజర్ గా మొదటగా బండపల్లి శైలజ ను నియామకం చేసుకున్నారు. ఈమె ఉన్నత విద్యావంతురాలు, ఈమధ్య జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికలలో 2 వ వార్డు మెంబరు గా ఎన్నుకో బడ్డారు. అయితే ప్రతి విషయం పరిశీలన చేస్తున్నాదని గమనించి విద్యా కమిషన్ ద్వారా ఆమె ఆ విధుల నుండి తప్పుకొనే విధంగా వ్యవహరించినారు. ఆమె తప్పుకొనే విధంగా కమిటీ ద్వారా వత్తిడి తీసుకొచ్చారు.

**టీపీస్ పాఠశాలల విలీనం...**

టీపీస్ పరిదిలో 6 పాఠశాలలను రెండు ప్రాథమిక పాఠశాలలను ఒకటిగా, రెండు ఉన్నత పాఠశాలలను ఒక ఉన్నత పాఠశాలగా సరిపడా మోలిక వసతులు కల్పించ కుండా ఆధార బాధగా విలీనం ఉత్తర్వులు తెచ్చి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు మూత్రశాలలు, త్రాగు నీరు సరిపోక చాలా ఇబ్బందులు అవుతున్నది. పాఠశాల ప్రారంభం అయినప్పుడు పాఠశాలలో ఉన్న మూత్రశాలలు అద్వానంగా మారడంతో చదువుకునే విద్యార్థుల విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలవకూడదని ఆలోచనతో నూతన నూతశాలలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. మూత్రశాల నిర్మాణానికి పూనుకొని పాఠశాల అకాడమీ పూర్తయినా కూడా నేటికీ అసంపూర్తిగానే మిగిలి ఉండడం చూస్తే అర్థమవుతుంది.

## యుద్ధ ప్రాతిపదికన మక్తల్-నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకం

**మొదటి పేజీ తరువాయి భాగం.**

నష్టపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మొదటి విడత పనులు కూడా పూర్తి చేయలేకపోయారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్ ఆర్థర్ కాటన్ మాదిరిగా చరిత్రలో నిలిచిపోయేలా ప్రాజెక్టుల నిర్మాణానికి కృషి చేస్తున్నారని కొనియాడారు. అదే దిశగా మక్తల్-నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని వేగంగా పూర్తి చేయాలని ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.


భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు,సర్పంచ్‌లు, కార్యకర్తలు


మాట్లాడుతున్న మంత్రి వాకిటి శ్రీహరి

రైతుల కష్టాలు తెలిసిన ప్రాంతీయ వ్యక్తిగా ఈ ప్రాజెక్టును పూర్తి చేయడం తన బాధ్యతగా భావిస్తున్నానని చెప్పారు. రూ.4,500 కోట్ల వ్యయంతో ఈ ప్రాజెక్టును నిర్మిస్తున్నామని తెలిపారు. ఇంకా 20 నెలల్లో ప్రాజెక్టు పూర్తి అయితే ఈ ప్రాంతం మొత్తం సస్యశ్యామలం అవుతుందని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు కోసం భూములు ఇచ్చిన కానుకుర్తి గ్రామ ప్రజల త్యాగం చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. దాదాపు 95 శాతం మంది రైతులు స్వచ్ఛందంగా భూములు ఇవ్వడం గొప్ప విషయం అని, భవిష్యత్ తరాలకు ఇది ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రాజెక్టు కోసం భూములు కోల్పోయిన కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని, వారికి ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ గ్రామ ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివరెడ్డి, మాజీ డిసిసి అధ్యక్షుడు కుంభం శివకుమార్ రెడ్డి, వివిధ గ్రామ సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల ఎన్నో ఏళ్ల కల ప్రజాపాలన

## రాష్ట్ర ముఖ్యమంత్రి నాయకత్వంలో నెరవేరింది

**కేటిదొడ్డి ఏప్రిల్19,ప్రభాతవార్త:** గద్వాల నియోజకవర్గం కె.టి దొడ్డి మండల కేంద్రంలో గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవం నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు. మండల కేంద్రములో కెటిదొడ్డి గ్రామానికి చెందిన నర్సమ్మ భర్త భీమయ్య ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం జరిగింది. ఇల్లునిర్మాణం పూర్తి కావడంతో నూతన గృహప్రవేశానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించడం జరిగింది. నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం చేసిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే కానుకను అందజేశారు. ఎమ్మెల్యేకి లబ్ధిదారులు శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ...నూతన ఇందిరమ్మ ఇల్లును ప్రారం భించిన లబ్ధిదారులకు హార్దిక శుభాకాం క్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్ల చేపట్టిన పథకం ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి కావడం లబ్ధిదారులు నూతన గృహప్రవేశం చేయడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరు పేదలైన ప్రజలకు ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేయించి వారికి విడతల వారీగా వారి ఖాతాలు డబ్బులను ఐదు లక్షల రూపాయలను నమోదు చేయడం జరిగింది. వాటికి తోడుగా లబ్ధిదారులు మరి కొంత డబ్బులతో ఇంటిని అన్ని వసతులతో ఏర్పాటు చేసుకోవ డం జరిగింది. గద్వాల నియోజకవర్గంలో మొదటి విడతలో 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం జరిగింది. దాదాపు గా 2000 పైగా ఇండ్లు నిర్మాణం పనులు కొనసాగుతున్న త్వరగా ఇంటి నిర్మాణం పనులు పూర్తిచేసుకొని గృహ ప్రవేశాలు చేయాలి. ఈ ఇందిరమ్మ రాజ్యంలో ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న పేదింటి ప్రజల సొంతింటి కల ప్రజాపాలన సీఎం రేవంత్ రెడ్డి తో సాధ్యమైనది అని పేర్కొన్నారు. ప్రజలు ఎవరు కూడా ఆందోళన అపోహాలు పడాల్సిన అవసరం లేదు ఇల్లు కట్టించుకుంటే డబ్బులు రావని అపోహాలు వద్దు ఇల్లు రానివారికి ఎవరు కూడా అపోహ పడవద్దండి. రెండో విడతలో త్వరలో కూడా అర్హులైన లబ్ధిదారులుకు మంజూరు ఏవిధంగా కృషి చేస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి నిర్మాణానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, గృహనిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి కి, గద్వాల నియోజకవర్గ ప్రజలందరి తరపున ధన్యవాదాలు ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళు గా మా సొంతింటి కల ప్రజాపాలన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృ త్వంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సారథ్యంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సహకారంతో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి మాకు చాలా సంతోషంగా ఉన్నది మేము ఎల్లప్పుడూ ముఖ్యమంత్రికి మంత్రికు గద్వాల ఎమ్మెల్యే రుణపడి ఉంటా మని వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసా య మార్కెట్ ఛైర్మెన్ హనుమంతు, మాజీ ఎం పి పి విజయ్, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు రాజశేఖర్, గ్రామ సర్పంచ్ నారాయణ,పార్టీ నాయకులు ఉరుకుందు, మైలగడ్డ శేఖర్,గోవిః దు, పిల్లి శ్రీను వార్డు సభ్యులు, బి.జంగిలప్ప, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


నూతన వస్త్రాలను అందిస్తున్న ఎమ్మెల్యే

## పండుగలా హ్యాపీ సండే

**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఒత్తిడి లేని జీవితం కోసమే : మేయర్ గుమ్మాల్ మమత**



చిన్నారులతో మేయర్ గుమ్మాల్ మమత


**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :** ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆదివారం మహబూబ్ నగర్ నగర పాలక సంస్థ ద్వారా నిర్వహించిన హ్యాపీ సండే కార్యక్రమం సాగింది. నగర వాసులందరినీ ఒకే చోట చేర్చి, ఉత్సాహాన్ని నింపడంలో ఈ వేడుక అద్భుతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మేయర్ గుమ్మల మమతా శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ రామాంజుల రెడ్డి, వివిధ డివిజన్ల కార్పొరేటర్ లు ప్రజలతో కలిసి సందడి చేశారు. చిన్నారుల ఆటపాటలు, డ్యాన్స్‌లు కేరింతలతో హ్యాపీ సండే కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగింది. పిల్లలతో కలిసి తల్లిదండ్రులు సరదాగా గడిపారు. స్థానిక కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనలు ద్వారా ఉల్లాస పరిచారు. నగర మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్.. మాట్లాడుతూ ఆరోగ్యం, ఉల్లాసం కోసం ప్రత్యేక ఆకర్షణలు ఒత్తిడి లేని జీవనం, స్నేహపూర్వక వాతావరణమే లక్ష్యంగా సాగిన హ్యాపీసండే కార్యక్రమం అందరికీ ఒక తీపి జ్ఞాపకంగా మిగులుతుందని అన్నారు.

## హజ్ యాత్రికులకు ఘన సన్మానం


**ఆత్మకూర్ ఏప్రిల్ 19, ప్రభాతవార్త;** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణం నుండి హజ్ యాత్రకు వెళ్లే అబ్దుల్ రషీద్, జయ బున్నిసాభ్యగములను పట్టణంలోని ప్రముఖులు ఆదివారం రోజు ఘనంగా సత్కరించారు. వెటర్నరీ విభాగంలో పనిచేస్తున్నటువంటి అబ్దుల్ రసీదు దంపతులను ఆజ్ యాత్రకు వెళ్లే సందర్భాన్ని పురస్కరించుకొని ఆ శాఖలో పనిచేస్తున్నటువంటి నరేందర్ మత ప్రవక్తలు పలువురు ఘనంగా సన్మానిస్తూ ప్రపంచశాంతి కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రతి మైనారిటీ సోదరుడు జీవితంలో ఒక్కసారి అయినా హజ్ యాత్రను సందర్శించేందుకు తమ వంతు సహాయ సహకారాలు అందించినట్లుగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిరాజ్ అహ్మద్, రఫిక్ తదితరులతో పాటుగా పలువురు మత పెద్దలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**ధన్వాడ,ఏప్రిల్19 ప్రభాతవార్త :** ధన్వాడ మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన స్థానికంగా విషాదాన్ని కలిగించింది. పోలీసుల వివరాల ప్రకారం, కిష్టాపూర్ గ్రామానికి చెందిన జైదు వెంకటయ్య (60) ఈ నెల 18న నారాయణపేటకు వెళ్లి తిరుగు ప్రయాణంలో ధన్వాడకు చేరుకున్నారు. అక్కడ నుంచి కిష్టాపూర్ వెళ్లేందుకు వేచి ఉండగా, అదే గ్రామానికి చెందిన జోగు కడపయ్య, గొండలి వెంకటయ్యలు ద్విచక్ర వాహనంపై వస్తుండగా వారితో కలిసి ముగ్గురూ ఒకే బైక్‌పై ప్రయాణం ప్రారంభించారు. ఈ క్రమంలో మణిపూర్ తాండ శివారులో ఎదురుగా వచ్చిన గుర్తుతెలియని ద్విచక్ర వాహనం ఢీకొనడంతో ముగ్గురూ గాయపడ్డారు. ప్రమాదంలో జైదు వెంకటయ్యకు తీవ్ర గాయాలు కావడంతో ఆయనను వెంటనే మహబూబ్‌నగర్ ఆసుపత్రికి తరలించగా, వైద్యులు పరీక్షించి మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుడి భార్య జైదు బాలమ్మ ఫిర్యాదు మేరకు గుర్తుతెలియని వాహనదారుడిపై కేసు నమోదు చేసినట్లు ధన్వాడ ఎస్సై వెంకటేష్ గౌడ్ తెలిపారు. ఘటనపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.


వెంకటయ్య (ఫైల్)

## లయన్స్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక




**నారాయణపేట, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా ఉట్కూర్‌లో లయన్స్ క్లబ్ 2026,2027 సంవత్సరానికి నూతన కమిటీ ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా ఎన్. విజయసింహారెడ్డి, కార్యదర్శిగా కృష్ణార్జున్ రెడ్డి, కె.శంకర్ ఎన్నికయ్యారు. ఎన్నికల అనంతరం నిర్వహించిన సమావేశంలో నూతన కమిటీ బాధ్యతలు స్వీకరించింది. ఈ సందర్భంగా జోన్ చైర్మన్ లయన్ జైపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై సభ్యులకు మార్గదర్శక సూచనలు అందించారు. క్లబ్ సేవా కార్యక్రమాలను మరింత విస్తరించి సమాజానికి సేవ చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో డి.హన్మంత్,సి.సూర్యప్రకాశ్‌రెడ్డి, డా.వై. జనార్ధన్ రెడ్డి, సి.వసంత్ కుమార్, ఎం. విజయకుమార్, వై.సుభాష్ తదితర సభ్యులు పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను సమావేశంలో అభినందించారు.

## చైన్ సిస్టం వ్యాపారాలకు దూరంగా ఉండాలి:ఎస్‌పి



జిల్లా ఎస్పీ డా.వినీత్

**నారాయణపేట, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :** నారాయణపేట ప్రజలు మల్టీ లెవెల్ మార్కెటింగ్ పేరుతో జరుగుతున్న గొలుసుకట్టు వ్యాపారాల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ డా.వినీత్ హెచ్చరించారు. సైబర్ నేరగాళ్లు కొత్త కొత్త పద్ధతుల్లో ప్రజలను మోసం చేస్తూ, అధిక లాభాల పేరుతో అమాయకులను ఆకర్షిస్తున్నారని తెలిపారు. తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు వస్తాయని చెప్పే స్కీములు ఎక్కువగా మోసపూరితమైనవేనని ఎస్పీ స్పష్టం చేశారు. ముఖ్యంగా మీ క్రింద ఎక్కువ మంది సభ్యులను చేర్చితే భారీ ఆదాయం వస్తుంది" అనే ఆఫర్లను నమ్మవద్దని సూచించారు. ఇలాంటి చైన్ సిస్టం వ్యాపారాల ద్వారా ప్రజల నుండి డబ్బులు సేకరించి, చివరకు భారీ ఆర్థిక నష్టానికి గురిచేస్తున్నారని చెప్పారు సోషల్ మీడియా వేదికలైన వాట్సాప్, టెలిగ్రామ్, ఫేస్‌బుక్‌ల ద్వారా మోసపూరిత ప్రకటనలు చేస్తూ, లగ్జరీ కార్లు, విదేశీ టూర్లు వంటి ఆశలు చూపించి ప్రజలను వలలో వేసుకుంటున్నారని తెలిపారు. ఈ వ్యాపారాలు ఎక్కువగా విదేశాల నుండి నిర్వహించబడుతూ, ఒక రాకెట్‌లా పనిచేస్తున్నాయని వివరించారు. గొలుసుకట్టు మార్కెటింగ్‌లో ముందుగా చేరిన వారికి మాత్రమే కొంత లాభం ఉండవచ్చని, తర్వాత చేరినవారు నష్టపోవడం ఖాయమని ఎస్పీ హెచ్చరించారు. ఇలాంటి సంస్థలు నిర్వహించే సమావేశాలు, సభలకు హాజరు కాకూడదని, అనుమానాస్పద లింకులు లేదా యాప్‌లు డౌన్‌లోడ్ చేయవద్దని సూచించారు . మోసపూరిత ప్రకటనలు లేదా ఆర్థిక మోసాలపై వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930కు ఫిర్యాదు చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## సెన్సెస్ శిక్షణలో మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

**పీఆర్‌టియూ స్టేట్ సెక్రటరీ అమరేంద్ర సాగర్**

**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మొదటి విడత హౌస్‌లిస్టింగ్ శిక్షణకార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న దరిమిలా వేసవితీవ్రత దృష్ట్యా శిక్షణకార్యక్రమాల్లో మెరుగైన సౌకర్యాలు సమకూర్చాలని పీఆర్‌టియూ స్టేట్ సెక్రటరీ అమరేంద్ర సాగర్ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ తీవ్రమైన వడగాలులు, ఉక్కపోత ఉన్నందున జాగ్రత్తగా ఉండాలని వాతావరణ శాఖ వారు హెచ్చరించిన నేపథ్యంలో ఉద్యోగ ఉపాధ్యాయులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అందువల్ల శిక్షణ కార్యక్రమాలు నిర్వహించే గదులలో ఎయిర్‌కూలర్,ఫ్యాన్లు, చల్లని నీరు,మజ్జిగ వంటి సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఆరోగ్యకరమైన వాతావరణంలో ఫలప్రదమైన శిక్షణ జరిగేటట్లు చూడాలని కోరారు. రాష్ట్రంలో తీవ్రమైన వడగాలుల పరిస్థితుల కారణంగా సెన్సెస్ శిక్షణా తరగతులు రోజంతా కాకుండా ఉదయం 8 గంటల నుండి మ. 1 గంట వరకు జరిగేటట్లు చూడాలని మానవీయ కోణంలో ఆలోచించాలని కోరారు.

## రైతుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

**మూసాపేట్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :** మండలంలోని జానంపేట్ గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో, కొమ్మిరెడ్డి పల్లి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి అనంతరం ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే డబ్బులు వారి ఖాతాల్లో పడతాయని ఎమ్మెల్యే జియంఆర్ అన్నారు, గ్రేడ్‌ఏ రకం (సన్నాలు) ధాన్యం క్వింటాకు రూ.2,389, సాధారణ రకం క్వింటాల్ కు రూ.2,350 మద్దతు ధర ఇస్తామని, సన్నరకం ధాన్యం క్వింటాల్ కు రూ.500 బోనస్ ఇస్తామని పేర్కొన్నారు. రైతుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వం ప్రధాన ధ్యేయమని సూచించారు, రైతుల తమ ధాన్యాన్ని దళారులకు అమ్ముకోకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని అమ్మాలని రైతులకు సూచించారు. ఎండలు ఈ సంవత్సరం ఎక్కువగా ఉండడంతోరైతులెవరు ఇబ్బందులు పడవద్దనే ఉద్దేశంతో ముందస్తుగానే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని పేర్కొన్నారు, ధాన్యం కొనుగోళ్లు పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని, గన్ని బ్యాగులు అవసరం ఉంటే ముందస్తు సమాచారం ఇవ్వాలని అధికారులను కోరారు, కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కావల్సిన అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయాలని సూచించారు. రైతులు పండించిన ధాన్యాన్ని చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఎమ్మెల్యే రైతులకు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రాజు, పిఎసిఎస్ అధికారులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శెట్టి చంద్రశేఖర్, అచ్చయ్యపల్లి మాజీ సర్పంచ్ బోయిన చంద్రశేఖర్, జానంపేట మాజీ సర్పంచ్ చెన్నమ్మ వెంకటయ్య, సీనియర్ నాయకులు ప్రతాపరెడ్డి, మాజీ ఎంపిటిసి కృష్ణయ్య, అచ్యుతారెడ్డి, నక్క లక్ష్మణ్, బోయ రవి, కటిక రాము, ఆయా గ్రామ సర్పంచులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

**నర్వ,ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** నర్వ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆయా గ్రామాల రైతులు కోరుతున్నారు. ప్రస్తుతం యాసంగి పంటలు కోతలు ప్రారంభమయ్యాయి. ఆరుగాలం కష్టించి పండించిన పంటను దళారుల చేతిలో పెట్టి మోసపోవడం జరుగుతుందని గ్రామాల రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే కొన్ని గ్రామాల్లో వరి కోతలు ప్రారంభించి పొలాల వద్దనే వడ్లను తక్కువ ధరలకు అమ్ముతున్నారు. ప్రభుత్వము స్పందించి తక్షణమే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు మద్దతు ధర అందించి వడ్లను కొనుగోలు చేయాలని రైతులు కోరుచున్నారు.

**కొనుగోలు కేంద్రాలు ఎక్కడ....?**

రాష్ట్రంలో రైతులు పండించిన ప్రతి వడ్లగింజను కొనుగోలు చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. కానీ ఇదివరకే కొంతమంది రైతులు కోతలు ప్రారంభించి వడ్లను అమ్ముతున్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేస్తామన్న కొనుగోలు కేంద్రాలు ఎక్కడున్నాయని ఆయా గ్రామాల రైతులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటి వరకు మండలంలో కలలో కూడా కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాలేదు. ప్రతి గ్రామంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి పొలాల వద్దనే ఉంటానని ప్రకటించిన ప్రభుత్వం నేటికీ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం సరికాదని మండిపడుతున్నారు. కాబట్టి రైతులు దళారులను ఆశ్రయించాల్సి వస్తున్నది. ప్రభుత్వము, అధికారులు, స్పందించి తక్షణమే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు.

## బీరెల్లి గ్రామంలో బహిరంగ మలవిసర్జన వంద శాతం నిర్మూలిస్తాం...

**ఇంటింటికి పోస్టర్‌లు అతికిస్తూ అవగాహన కల్పిస్తున్న గ్రామ సర్పంచు**

**గద్వాల ఏప్రిల్ 19, ప్రభాతవార్త :** బీరెల్లి గ్రామంలో వంద శాతం మల విసర్జనను నిర్మూలిస్తామని, గ్రామ ప్రజల చైతన్యంతో బహిరంగ మలవిసర్జన రహిత గ్రామంగా మారుస్తానని గ్రామ సర్పంచ్ గౌని కవితారాధకృష్ణ రెడ్డి అన్నారు. ఈ నెల నాలుగు తేదిన జరిగిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామసభ నిర్వహించి, అందులో గ్రామ ప్రజల భాగస్వామ్యంతో బహిరంగ మలవిసర్జన చేయరాదని గ్రామ ప్రజలందరూ తీర్మానించి గ్రామసభలో ఆమోదింపబడిందని, ఈ తీర్మాణానికి కట్టుబడి పనిచేస్తామని ఆమె అన్నారు. ఆదివారం ఆమె గ్రామ అభివృద్ధిపై మాట్లాడుతూ గ్రామంలో పలు రకాల అభివృద్ధి పనులు చేయాల్సి ఉందని, అందులో భాగంగా మొదటగా బహిరంగ మలవిసర్జన రహిత గ్రామంగా చేయడమే లక్ష్యంగా గ్రామ పాలకులమందరం పని చేస్తున్నామని అన్నారు. గ్రామ ప్రజలందరూ స్వంత మరుగు దొడ్డిని వాడాలని, బహిరంగ మలవిసర్జన చేయరాదనీ ఇంటింటికి పోస్టర్లువేస్తూ, అవగాహన కల్పిస్తున్నామన్నారు. ప్రతిరోజు తెల్లవారుజామున 4గంటల నుండి ఉదయం 8గంటలవరకు గ్రామం నాలుగు దిక్కుల వార్డు సభ్యులు, సర్పంచు, ఉప సర్పంచు. గ్రామ పెద్దలు కలిసి గ్రామ ప్రజలు బహిరంగ మల విసర్జన చేయకుండా కాపలా కాస్తూ మలవిసర్జనకు వచ్చిన వారిని అడ్డుకొని వారిని చైతన్యవంతులను చేసి, సొంత మరుగుదొడ్డి వాడే విధంగా అవగాహన కల్పించి వెనక్కు పంపించడం జరుగుతుందన్నారు. ఎవరికైతే వ్యక్తిగత మరుగుదొడ్డి లేదో వారు గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శికి వ్యక్తిగత గృహ మరుగుదొడ్డి (ఐ హెచ్ హెచ్ ఎల్ ) కొరకు దరఖాస్తు చేసుకువాలని సూచిస్తున్నామని తెలిపారు. దరఖాస్తు ఇచ్చిన వారికి కచ్చితంగా ఉపాధి హామీ పథకం ద్వారా స్వచ్ఛభారత్ మిషన్ కార్యక్రమంలో వ్యక్తిగత మరుగుదొడ్డి మంజూరు చేయడం జరుగుతుందన్నారు. బీరెల్లి గ్రామ ప్రజలందరూ గ్రామ పంచాయతీ చేపటిన ప్రతిష్టాత్మకమైన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యసిద్ధికోసం ఉపసర్పంచ్ యం.పరుశరామ్ నాయుడు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు నరంతర కృషి చేస్తున్నట్లు ఆమె తెలిపారు.

## రెడ్డి కార్పొరేషన్ కార్యవర్గం వెంటనే ఏర్పాటు చేయాలి

**పాలమూరు రెడ్డి సేవా సమితి అధ్యక్షుడు తూము ఇంద్రసేనారెడ్డి**

**మహబూబ్‌గర్ ఏప్రిల్ 19, ప్రభాతవార్త :** రాష్ట్రంలో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు కోసం ప్రభుత్వం కార్యవర్గాన్ని ఏర్పాటు చేసి రెడ్లలోని బీద విద్యార్థులకు అండగా నిలవాలని అధ్యక్షుడు తూము ఇంద్రసేనారెడ్డి కోరారు. పాలమూరు రెడ్డి సేవ సమితి ఉమ్మడి జిల్లా కార్యవర్గ సమావేశం ఆదివారం అధ్యక్షుడు తూము ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో రాజా బహదూర్ రెడ్డి కన్వెన్షన్ సెంటర్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీద రెడ్డి కుటుంబాలకు ఆర్థికంగా ఆసరాగా ఉండాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇబీసీ ని రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలని తద్వారా పేద విద్యార్థులకు విద్య ఉద్యోగాల్లో రిజర్వేషన్లు పూర్తిస్థాయిలో అమలు చేయాలని కోరారు. ఇటీవల జరిగిన ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థి సందీప్ రెడ్డి జ్ఞాపిక తో సత్కరించారు. తిరుపతి లో నిర్మించబోయే రెడ్డి భవన్ కు త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేస్తారని నిర్వాహకులు డి. మురళీకృష్ణ రెడ్డి తెలిపారు. పాలమూరు రెడ్డి సేవ సమితి సిల్వర్ జూబ్లీ ఉత్సవాలను నవంబర్ నెలలో నిర్వహిస్తామని ఇంద్రసేనారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి మల్లు నర్సింహారెడ్డి, ఉపాధ్యక్షులు వెంకట్రామిరెడ్డి, ఉదయశ్రీ, ప్రచార కార్యదర్శి సురేందర్ రెడ్డి, కార్యదర్శి కోటేశ్వర్ రెడ్డి, మహిళా విభాగం అధ్యక్షురాలు మల్లు సరస్వతీ, జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు వెంకట్రాంరెడ్డి , నారాయణరెడ్డి, మదన్ మోహనరెడ్డి, వెంకట్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, దశరథ్ రెడ్డి యాదగిరి గుట్ట రెడ్డి భవన్ కార్యవర్గం సభ్యులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

**-రైతులు దళారీలను నమ్మి మోసపోవద్దు**
**-ధాన్యం కొనుగోళ్లు పారదర్శకంగా ఉండాలి**
**-పోతులమడుగు,అన్నాసాగర్‌లలో వరికొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎంఆర్**



పోతులమడుగులో వరికొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

**భూత్పూర్,ఏప్రిల్ 19,ప్రభాతవార్త :** రైతుల సంక్షేమమే సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని దేవరకద్ర ఎమ్మెల్యే గవినోళ్ల మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్) స్పష్టం చేశారు. ఆదివారం భూత్పూర్ మండలంలోని పోతులమడుగు, అన్నాసాగర్ గ్రామాలలో వరికొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే జీఎంఆర్ ప్రారంభించారు. పోతులమడుగులో ఐకెపి ఆధ్వర్యంలో, అన్నాసాగర్‌లో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరికొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించిన సందర్భంగా ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ రైతులు తాము పండించిన వరిని విక్ర యించేందుకు దళారీలను నమ్మకుండా ప్రభుత్వం ఐకెపి ద్వారా ఏర్పాటు చేసిన వరికొనుగోలు కేంద్రాలలో మాత్రమే అమ్మాలని సూచించా



వరికొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని తూకం వేస్తున్న ఎమ్మెల్యే

రు. ధాన్యం అమ్మిన 48గంటల్లోనే రైతుల ఖాతాల్లోకి డబ్బులు జమ అవుతాయని, రైతులు ఈ విషయంలో ఎలాంటి భయాందోళనలు చెందకూడదన్నారు. వరి ఏ-గ్రేడు సన్నాలకు క్వింటాల్ ధర రు.2,389,సాధారణ రకం ధాన్యం క్వింటాల్‌కు రు.2,350లు ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. సన్నరకం వరిధాన్యం క్వింటాల్‌కు ప్రభుత్వం రు.500బోనస్ ఇస్తుందని ఎమ్మెల్యే జీఎంఆర్ పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాలు పూర్తిగా పారదర్శకంగా ఉండాలని, కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బంధులు కల్గకుండా చూడాలని ఎమ్మెల్యే సూచించారు. రైతు పండించిన ధాన్యాన్ని చివరి గింజవరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని పేర్కొన్నారు. గన్నీ బ్యాగులు అవసరముంటే అధికారులు ముందస్తుగా సమాచారమివ్వాలని ఎమ్మెల్యే జీఎంఆర్ సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, భూత్పూర్ మున్సిపల్ చైర్మన్ ముడావత్ బాలకోట్టి, మూడోవార్డు కౌన్సిలర్ పాల్యావత్ లాల్య(లాలు) నాయక్, తహసిల్దార్ కిషన్‌నాయక్, మండల వ్యవసాయాధికారి మురళిధర్‌లతో పాటు పోతులమడుగు సర్పంచి ఆనంద్‌రెడ్డి, రావులపల్లి సర్పంచి తొండ శ్రీశైలం, కాంగ్రెస్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు హరియా నాయక్, మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు నర్సింహులు నాయకులు రవీందర్‌రెడ్డి, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ప్రారంభోత్సవం

**ముఖ్యఅతిథులుగా పాల్గొన్న మంత్రి జూపల్లి, జెడి లక్ష్మీనారాయణ**

**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** మహబూబ్ నగర్ జిల్లా మహబూబ్ నగర్ మున్సిపల్ బైపాస్ లో ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నూతన బ్రాంచ్ ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరయ్యారు. ప్రత్యేక అతిథులుగా మాజీ సీబీఐ జేడీ వివి లక్ష్మీనారాయణ, మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఉబేదుల్లా కొత్వాల్, సయ్యద్ ఇబ్రహీం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో నాణ్యమైన విద్య ఎంతో కీలకమని తెలిపారు. ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ వంటి విద్యాసంస్థలు గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మెరుగైన అవకాశాలు కల్పిస్తున్నాయని అభినందించారు. మాజీ సీబీఐ జేడీ లక్ష్మీనారాయణ మాట్లా డుతూ విద్యార్థులు క్రమశిక్షణతో పాటు విలువలతో



ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ప్రారంభిస్తున్న రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు,మాజీ సీబీఐ జేడీ వివి లక్ష్మీనారాయణ



స్కూల్ యాజమాన్యంతో మంత్రి జూపల్లి, జెడి లక్ష్మీనారాయణ

కూడిన విద్యను అభ్యసించాలని సూచించారు. విద్య ద్వారానే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ఉబేదుల్లా కొత్వాల్ మాట్లాడుతూ విద్యార్థులకు మంచి విద్యతోపాటు క్రమశిక్షణ విలువలు నేర్పించాలని తెలియజేశారు. సయ్యద్ ఇబ్రహీం మాట్లాడుతూ మహబూబ్ నగర్ ప్రాంతంలో ఈ విద్యాసంస్థ ప్రారంభం కావడం స్థానిక విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ మమత శ్రీనివాస్, కార్పొరేటర్లు ఎ.రామస్వామి, ఎ.నరసింహులు, ఉమర్ కొత్వాల్, పూజిత, మాజీ మున్సిపల్ చైర్మన్ కె.నరసింహులు, పాఠశాల యాజమాన్యం మొహమ్మద్ యూనుస్, విక్రం రానా, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళా బిల్లు పేరుతో బిజెపి రాజకీయం

**బిల్లులో ఓబిసి కోటా అమలు చేయాలి : డిసీసి అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్**

**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** మహిళా బిల్లు పేరుతో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజకీయం చేస్తున్నదని డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయములో ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మహిళా బిల్లుకు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకమని బిజెపి చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. మహిళా సాధికారిత కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేసినట్టు తెలిపారు. మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ చట్టం తీసుకొచ్చి మహిళలకు భాగస్వామ్యం కల్పించినట్లు తెలిపారు. అన్ని రంగాల్లో మహిళలకు అవకాశాలు కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందన్నారు. మహిళా బిల్లుకు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకం కాదన్నారు. డీలిమిటేషన్ బిల్లును మహిళా బిల్లుతో ముడిపెట్టడం సరికాదన్నారు. ఇప్పుడున్న 543 పార్లమెంట్ స్థానాలకు అనుగుణంగా మహిళా రిజర్వేషన్ బిల్లు పెడితే కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇస్తుందన్నారు. మహిళా బిల్లులో ఓబీసి కోటా ఉండాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. టీపీసికి అధికార ప్రతినిధి జహీర్ అక్తర్ మాట్లాడుతూ మహిళా బిల్లు పేరుతో ప్రతిపక్ష ఇండియా కమిటీని ప్రజల ముందు బదనాం చేయడానికి బిజెపి ప్రయత్నిస్తున్నదని ఆరోపించారు. తమిళనాడు, బెంగాల్ ఎన్నికల్లో లబ్ధిపొందడానికి బీజేపీ ప్రభుత్వం డ్రామాలు ఆడుతున్నదని విమర్శించారు. టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఏపీ మిథున్ రెడ్డి మాట్లాడుతూ డీలిమిటేషన్ వల్ల దక్షిణాది , ఈశాన్య రాష్ట్రాలకు నష్టం జరుగుతున్న విషయాన్ని ఏఐసిసి అగ్ర నాయకులు రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి పలు సార్లు చెప్పడం జరిగిందన్నారు. మహిళలను మోసం చేసే విధంగా బిజెపి ప్రభుత్వం బిల్లుపై రాజకీయాలు చేస్తున్నదని ఆరోపించారు. తెలంగాణ ఏర్పాటుపై బిజెపి ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలు దురదృష్టకరమని అన్నారు. సమావేశంలో నాయకులు చంద్రకుమార్ గౌడ్, సీజే బెనహర్ , రాములు యాదవ్, ఫయాజ్, అలీమ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డిసీసి అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్

# చలకాని వెంకట్ యాదవ్‌కు సన్మానం

**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడిగా రెండోసారి విజయం సాధించిన చలకాని వెంకట్ యాదవ్‌ను యాదవ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించారు. మహబూబ్‌నగర్‌లోని లక్ష్మీ నగర్ కాలనీలో జరిగిన సమావేశానికి జిల్లాఅధ్యక్షుడు పి.అంజన్నయాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ జుర్రు నారాయణ యాదవ్, ప్రధాన కార్యదర్శి భరత్ కుమార్‌యాదవులు పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో యాదవ విద్యావంతుల వేదికతో పాటు అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర, జిల్లా, మండల సభ్యులు పాల్గొని గజమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదవ సమాజ అభివృద్ధికి విద్యారంగంలో కీలకఅడుగులు వేయనున్నట్లు ప్రకటించారు. గతంలో రావు బహదూర్ వెంకట్రామిరెడ్డి రెడ్డి సమాజానికి విద్యాభివృద్ధి కోసం నిర్మించిన రెడ్డి హాస్టల్ ను ఆదర్శంగా తీసుకుని, యాదవ సమాజం కోసం శ్రీకృష్ణ ఎడ్యుకేషనల్ ట్రస్టు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ట్రస్ట్ ద్వారా హాస్టల్ నిర్మాణం, అక్షరాస్యత పెంపు, రాజకీయ శిక్షణ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర ప్రధానకార్యదర్శి బైకాని బాలుయాదవ్ మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో కమిటీలు ఏర్పాటు చేసి పే బ్యాక్ టు సొసైటీ" కార్యక్రమాల ద్వారా యాదవ సమాజానికి సామాజిక, ఆర్థిక, రాజకీయంగా చేయూతనిస్తామని చెప్పారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ పరిధిలోని నారాయణపేట, నాగర్‌కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాలజిల్లాలమండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు హాజరయ్యారు. ఈ సమావేశంలో జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం చైర్మన్ శాంతన్న యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.వెంకటనర్సయ్య



చలకాని వెంకట్ యాదవ్‌ను సన్మానిస్తున్న దృశ్యం

యాదవ్, రాష్ట్ర కార్యదర్శి వై.రవికుమార్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ ప్రధానకార్యదర్శి రాములుయాదవ్, కార్పొరేటర్ పెద్దగొల్ల నరసింహులు యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిలు యాదవ్, అఖిల భారతయాదవమహాసభ మహబూబ్‌నగర్ డివిజన్‌అధ్యక్షులు రమేష్ యాదవ్, ప్రధానకార్యదర్శి పెద్దగొల్లశ్రీనివాస్‌యాదవ్, విద్యావంతుల వేదికమహబూబ్‌నగర్ తాలూకా అధ్యక్షులు జి.రవికుమార్ యాదవ్, దేవరకద్ర ప్రధాన కార్యదర్శి బత్తుల మల్లేష్ యాదవ్, జడ్చర్ల తాలూకా ప్రధాన కార్యదర్శి విశ్వేశ్వర్ యాదవ్, నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ యాదవ్, వనపర్తి జిల్లా కన్వీనర్ రాములు యాదవ్, నారాయణపేట జిల్లా అధ్యక్షులు రఘువీర్ యాదవ్, యాదవ గద్వాల జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, భూత్పూర్ కౌన్సిలర్ నిమ్మల అన్నపూర్ణ యాదవ్, మహాసభ పట్టణ అధ్యక్షులు తాటికొండ నరసింహ యాదవ్, విద్యావంతుల వేదిక పట్టణ అధ్యక్షులు బుచ్చన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళ ద్రోహి కాంగ్రెస్ పార్టీ

మొదటి పేజీ తరువాయి భాగం..



మీడియాతో మాట్లాడుతున్న శ్రీనివాస్ రెడ్డి, సాహితీ రెడ్డి

తమఓటుద్వారా కాంగ్రెస్‌ను తిరస్కరిస్తున్న బుద్ధిరావడం లేదు ప్రధానినరేంద్రమోడీకి భారతీయజనతాపార్టీకి ఎక్కడ పేరు వస్తుందోనని భయంతో బిల్లును అడ్డుకోవడం దురదృష్టకరం.

**కాంగ్రెస్ కు బుద్ధి చెబుదాం :**

**మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సాహితి రెడ్డి**

మహిళా బిల్లుకు వ్యతిరేకంగా ప్రోత్సహించిన కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధిచెప్పాలని బిజెపి మహిళా మోర్చా మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షురాలు సాహితీరెడ్డి కోరారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ చరిత్రలో మహిళా ద్రోహిగా కాంగ్రెస్‌పార్టీ నిలిచిపోయిందన్నారు. కార్యక్రమంలో రాష్ట్రకార్యవర్గ సభ్యులు అచ్చుగట్ల అంజయ్య, జిల్లా అధ్యక్షులు పి. శ్రీనివాస్ రెడ్డి, భగీరథ కాలనీ కార్పొరేటర్ పాండురంగారెడ్డి, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రెడ్ల కృష్ణయ్య, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు కొత్తగంజి కార్పొరేటర్ పిట్టల యాదయ్య, జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షులు ఫరూక్, నాయకులు గాల్ రెడ్డి, పెద్ద నర్సింలు , పోతుల రాజేందర్ రెడ్డి, జాజం సుబ్రహ్మణ్యం, జ్యోతి రెడ్డి, బాలేశ్వ రమ్మ, దర్పల్లి హరికృష్ణ, మిట్ట వీధి నాగరాజు ,శ్రీశైలం యాదవ్, కరుణాకర్ రెడ్డి, అనంతరెడ్డి, వేణు గోపాల్ రెడ్డి, గుబ్బ భరత్ కుమార్ పాల్గొన్నారు.

## వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో

**ఆర్యవైశ్య విద్యార్థిని విద్యార్థులకు సన్మాన కార్యక్రమం**

**మక్తల్ టౌన్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :** మక్తల్ వాసవి దేవాలయం నందు ఆర్యవైశ్య ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరంలో ప్రతిభకనపరిచి అత్యధిక మార్కులు సాధించిన ఆర్యవైశ్య విద్యార్థిని, విద్యార్థులకు వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు కల్వల ప్రసన్న కిషోర్, ప్రధాన కార్యదర్శి కౌకుంట్ల నందిని ,కోశాధికారి తాళంపల్లి రవళి, ఆర్యవైశ్యమహిళా సంఘం గౌరవఅధ్యక్షులు కొత్త మీరాబాయి, మహిళాసంఘం అధ్యక్షులు బౌరిశెట్టిపద్మ, మనసాని సరళ ,క్లబ్ సభ్యులు, ఆర్యవైశ్య మహిళా సంఘం సభ్యులు, ఆర్యవైశ్య సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు నర్వలో కొనుగోలు కేంద్రం ప్రారంభం

**నర్వ, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :** మండల కేంద్రము లోనీ ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో పశుసంవర్ధక, క్రీడలు యువజన సర్వీసుల శాఖా మంత్రి శ్రీ వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు సోమవారం ఉదయం 11:00 గంటలకు యాసంగి వరి, మక్క జొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరుగుతుందని సిఈఓ ఉదయ్‌కుమార్ తెలిపారు. కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవానికి ఆయాగ్రామాల రైతులు, ప్రజాపతినిధులు, అధికారులు, అన్ని పార్టీల నాయకులు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు హాజరై విజయవంతం చేయాలన్నారు.

## అయ్యప్పస్వాముల సన్నిధాన భవన నిర్మాణానికి సర్పంచి భూమిపూజ

**భూత్పూర్,ఏప్రిల్ 19,ప్రభాతవార్త :** భూత్పూర్ మండలం అన్నాసాగర్ గ్రామంలో అయ్యప్ప స్వాముల సన్నిధాన భవన నిర్మాణ పనులకు సర్పంచి ఆల శ్రీకాంత్‌రెడ్డి ఆదివారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచి ఆల మాట్లాడుతూ గ్రామంలో గత నాలుగైదేళ్లుగా అయ్యప్ప దీక్షా స్వాముల సంఖ్య పెరిగిందని, గ్రామంలో స్వాములకు సన్నిధానం ఏర్పాటు చేయడం ఎంతో సంతోషాన్ని కల్గిస్తోందన్నారు. భక్తులు ముఖ్యంగా యువకుల్లో ఆధ్యాత్మిక భావన పెంపొందేందుకు స్వాముల సంఖ్య ఇంకా పెరగాల్సిన అవసరముందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచి భాగ్యశ్రీరమేష్, వార్డు సభ్యులు పెద్ద శివ, బోయ వసంతచెన్నయ్య, ఎ శశిబాబు, వెంకట్‌రాములు, సురేందర్‌రెడ్డి, చెన్నయ్య, శివకుమార్, బీఆర్ఎస్ మైనార్టీ నాయకుడు ఎండి షాకీర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రతిభను వెలికి తీసేందుకే ఖేల్ మహోత్సవ్

**నియోజకవర్గ కన్వీనర్ ముచ్చర్ల జనార్దన్ రెడ్డి**

**జడ్చర్ల, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :** జడ్చర్లలో ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్ 2026 క్రీడా పోటీలు ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా ఆదివారం జడ్చర్ల పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నియోజకవర్గస్థాయిలో కబడ్డీ, వాలీబాల్, క్రికెట్, ఖోఖో ఫైనల్ మ్యాచ్‌లు జరిగాయి. బాలానగర్, జడ్చర్ల టౌన్, నవాబుపేట్, ఊరుకొండ, జడ్చర్ల రూరల్ మండలాల జట్లు పోటీల్లో పాల్గొన్నాయి. క్రికెట్ విన్నర్ జడ్చర్ల టౌన్, వాలీబాల్, కబడ్డీ విన్నర్ బాలానగర్, ఖోఖో విన్నర్ ఊరుకొండ గెలిచారు. సంసద్ ఖేల్ పార్లమెంట్ ఇంచార్జ్ ముచ్చర్ల జనార్దన్ రెడ్డి బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల అధ్యక్షులు, బిజెపి జిల్లా పట్టణ నాయకులు, వ్యాయామ ఉపాధ్యాయులు, యువకులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి రూ.5లక్షల సాయం

**మెడికల్ విద్యార్థి కాత్రావత్ సురేష్ కుటుంబానికి అండగా ఉంటాం : ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి**



సురేష్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

**జడ్చర్ల, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** ఇటీవల మరణించిన జడ్చర్ల మండలంలోని కురువపల్లి పలుగుతాండకి చెందిన ఉస్మానియా మెడికల్ కాలేజ్ పీజీ విద్యార్థి కాత్రావత్ సురేష్ కుటుంబానికి అండగా ఉంటామని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ప్రకటించారు. ఈ మేరకు ఆదివారం జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి పరామర్శించారు. విద్యార్థి మృతి పట్ల సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, ఆయన తల్లిదండ్రులను ఓదార్చారు. ఆ కుటుంబానికి అండగా ఉంటానని ప్రకటించి, తన వంతు సాయంగా రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించారు. బాధిత కుటుంబానికి తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు.